

# వార్త వేకువ

తెలుగు దినపత్రిక

నిజం వైపు నిరంతరం...

PRGI No: TGTEL/26/A2290




ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : అవనగంటి అనిల్ కుమార్ సంపుటి : 01 సంచిక : 111 వెల : 4 పేజీలు : 08 బుధవారం 19 - 08 - 2026

## 5జీతో వేగం.. 6జీ పైనా భారత్ దృష్టి




- 2030 నాటికి భారత్‌లో 62 శాతానికి చేరనున్న 5జీ వినియోగం
- ఆసియా పసిఫిక్ సగటును అధిగమించనున్న ఇండియా
- కవరేజీ కంటే వినియోగం పెంచడమే అసలు సవాల్ అని వెల్లడి
- భారత్ డిజిటల్ ప్రగతిపై జీఎస్ఎంఏ నివేదికలో ప్రశంసలు

**వార్త వేకువ, ఢిల్లీ, ఆగస్టు 18 :** 5జీ టెక్నాలజీ వినియోగంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలవనుందని, 2030 నాటికి దేశంలో 5జీ స్వీకరణ 62 శాతానికి చేరుకుంటుందని 'గ్లోబల్ మొబైల్ కమ్యూనికేషన్స్ సిస్టమ్'(జీఎస్ఎంఏ) తన తాజా నివేదికలో వెల్లడించింది. ఇది ఆసియా పసిఫిక్ ప్రాంత సగటు 50 శాతం కంటే గణనీయంగా ఎక్కువ కావడం విశేషం. ఈ ప్రాంతంలో బంగ్లాదేశ్, ఇండోనేషియా, పాకిస్థాన్‌లతో పాటు భారత్‌ను కూడా 'ప్రముఖ దేశం'గా జీఎస్ఎంఏ గుర్తించింది. ఒకప్పుడు నెట్‌వర్క్ కవరేజీ పెద్ద సవాల్‌గా ఉండగా, ఇప్పుడు దేశంలో ఆ సమస్య దాదాపు పరిష్కారమైందని - మిగతా 2 లో

## పసిబిడ్డతో అసెంబ్లీకి విజయ్ పార్టీ ఎమ్మెల్యే

- సోషల్ మీడియాలో చర్చ
- తమిళనాడు అసెంబ్లీకి పసిబిడ్డతో టీవీకే ఎమ్మెల్యే పల్లవి
- సోషల్ మీడియాలో మిశ్రమ స్పందన.. కొందరు మద్దతు, కొందరు విమర్శ
- బిడ్డను ఇంట్లో వదిలిరాలేనని స్పష్టం చేసిన ఎమ్మెల్యే
- ఇబ్బందులు తెలియకుండా ట్రోల్ చేయడం సరికాదన్న పల్లవి



**వార్త వేకువ,చెన్నై, ఆగస్టు 18 :** తమిళనాడు అసెంబ్లీ సమావేశాలకు ఓ మహిళా ఎమ్మెల్యే తన పసిబిడ్డతో హాజరవడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఆర్. పల్లవి, కొన్ని - మిగతా 2 లో

## అర్జున అవార్డు గ్రహీతలకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు




- అర్జున అవార్డులకు ఎంపికైన తెలంగాణ క్రీడాకారులకు ముఖ్యమంత్రి అభినందనలు
- షట్లర్ గాయత్రి, షూటర్ ధనుష్‌లను ప్రశంసించిన రేవంత్ రెడ్డి
- వీరిద్దరూ తెలంగాణకు, దేశానికి గర్వకారణమని వ్యాఖ్య

## వెలుగులోకి అరుదైన జీవి



- 'గంగైఇక్తిస్ ఇండోనేపాలికస్'గా నామకరణం
- భారత్-నేపాల్ సరిహద్దు ప్రాంతంలో ఓ బోరుబావి నుంచి బయటపడ్డ జీవి
- గంగానది పేరుతో దీనికి 'గంగైఇక్తిస్' అనే పేరు
- 'చౌధురిడే' కుటుంబానికి చెందిన కొత్త జాతిగా గుర్తింపు

**వార్త వేకువ, ఢిల్లీ, ఆగస్టు 18 :** సోషల్ మీడియాలో వైరల్ అయిన ఓ వీడియో శాస్త్రవేత్తలను ఓ అరుదైన చేప జాతి ఆచూకీ - మిగతా 2 లో

## 'ఆపరేషన్ సిందూర్'పై డిస్కవరీ చానల్ డాక్యుమెంటరీ

- ఉలిక్కిపడిన పాకిస్థాన్!
- 'ఆపరేషన్ సిందూర్'పై డిస్కవరీ డాక్యుమెంటరీతో కలకలం
- భారత్ వాదనలను తప్పుబడుతూ పాక్ సైన్యం అధికారిక ప్రకటన
- ఉగ్రసంస్థలకు భారీ నష్టం జరగడంతో పాక్ ఎదురుదాడి



**వార్త వేకువ, ఢిల్లీ, ఆగస్టు 18 :** భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై డిస్కవరీ ఛానెల్ రూపొందించిన డాక్యుమెంటరీ ప్రస్తుతం పాకిస్థాన్‌లో తీవ్ర ప్రకంపనలు - మిగతా 2 లో

## బీసీల జనాభా లెక్కలు తేల్చి సామాజిక న్యాయం కల్పించాం

- అమరవీరుల స్తూపానికి ప్రాధాన్యతే పాపన్న గౌడ్ విగ్రహానికి ఉండాలి
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం
- ట్యాంక్‌బండ్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు
- బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించిన సీఎం



**వార్త వేకువ, హైదరాబాద్, ఆగస్టు 18 :** తెలంగాణ చరిత్రలోనే బీసీల జనాభా లెక్కలు తేల్చి సామాజిక న్యాయం అందించిన తొలి ప్రభుత్వం తమదేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. అర్హులైన నేత, గీత కార్మికులకు పెన్షన్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ప్రజాపాలనను కాపాడుకోవాలని, మళ్లీ పాత దొరల గద్దెనెక్కేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వొద్దని పిలుపునిచ్చారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని మంత్రులు, గౌడ సంఘాల నేతల సమక్షంలో సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గౌడ, యాదవ, ముదిరాజ్, దళిత వర్గాలను ప్రోత్సహించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఏ ఒక్క కులానికో, మతానికో పరిమితం కాలేదని, బహుజనులను ఏకతాటిపైకి తెచ్చి గోల్కొండ కోటపై జెండా ఎగురవేశారని రేవంత్ రెడ్డి తెలిపారు. కులవృత్తులను గౌరవిస్తూనే పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ చదివించాలని తల్లిదండ్రులను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కుటుంబ న్యాయం మాత్రమే - మిగతా 2 లో



## మేము అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి ఒక ఎకరం భూమి ఇస్తాం

- తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- భూ లక్ష్మి పథకం కింద పేదలకు ఎకరం చొప్పున ఇస్తామన్న కవిత
- రేవంత్ రెడ్డికి భూమి అంటే కేవలం వ్యాపార లావాదేవీలేనని విమర్శ
- రాష్ట్రంలో రేవంత్, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల దోపిడీ సాగుతోందని ఆరోపణ

**వార్త వేకువ, హైదరాబాద్, ఆగస్టు 18 :** తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ప్రకటన చేశారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే 'భూ లక్ష్మి పథకం' కింద భూమి - మిగతా 2 లో

## ఈసీ లక్షలాది ఓట్లను తొలగించింది




- మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపణ
- ఓటర్ల జాబితా నుంచి భారీగా ఓట్లు తొలగించారని ఆరోపణ
- సుమారు 73 లక్షల ఓట్లు తొలగించారన్న మహేశ్ కుమార్ గౌడ్
- బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో పర్యటించడం లేదని విమర్శ



## గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా వర్ల రామయ్య, దళవాయి రమ

- అభ్యర్థుల ఎంపికకు ఆమోదం తెలిపిన ఏపీ కేబినెట్
- ఆమోదం కోసం గవర్నర్ వద్దకు చేరిన దస్త్రం
- సీనియారిటీకి, పార్టీ సేవకు గుర్తింపునిచ్చిన టీడీపీ అధిష్ఠానం
- గత ఎమ్మెల్సీల పదవీకాలం ముగియడంతో ఏర్పడిన ఖాళీలు

**వార్త వేకువ, అమరావతి, ఆగస్టు 18 :** ఆంధ్రప్రదేశ్‌లో గవర్నర్ కోటాలో ఖాళీగా ఉన్న రెండు ఎమ్మెల్సీ స్థానాలకు రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థులను ఖరారు చేసింది. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సీనియర్ నేత వర్ల రామయ్య, అనంతపురం జిల్లాకు చెందిన బీసీ మహిళా నేత దళవాయి రమాదేవిలను శాసనమండలికి నామినేట్ చేయాలని ఏపీ కేబినెట్ నిర్ణయించింది. - మిగతా 2 లో

## స్థానిక ఎన్నికల్లో కూటమితో కలిసి బరిలోకి దిగుతాం




- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్
- స్థానిక ఎన్నికల కోసం మంత్రి సత్యకుమార్ నేతృత్వంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశామన్న మాధవ్
- ప్రతి గ్రామంలో కమలం జెండా ఎగిరేలా ముందుకు వెళ్లాలని శ్రేణులకు పిలుపు
- విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకున్నామని వ్యాఖ్య

**వార్త వేకువ, అమరావతి, ఆగస్టు 18 :** ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే కూటమి భాగస్వాములతో కలిసే బరిలోకి దిగుతామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ స్పష్టం చేశారు. విశాఖపట్నంలో జరిగిన పార్టీ నాయకులు, కార్యకర్తల కీలక - మిగతా 2 లో

## అక్టోబర్‌లోగా స్థానిక సంస్థల ఎన్నికలు

- బీసీ రిజర్వేషన్ల అమలుకు కేబినెట్ ఆమోదం
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలే ప్రధాన అజెండాగా భేటీ
- పరిశ్రమలు, ఐటీ, ఇంధనం, పర్యాటక రంగాలపై చర్చ



**వార్త వేకువ, అమరావతి, ఆగస్టు 18 :** స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33.1 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించింది. కేంద్ర ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన సుమారు రూ.16,500 కోట్ల నిధులు మురిగిపోకుండా అక్టోబర్‌లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. ఏపీ పంచాయతీరాజ్ చట్టం-1994 నిబంధనల ప్రకారం బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. న్యాయపరమైన అంశాల్లో ఉన్న 23 మునిసిపాలిటీల విలీనాన్ని తర్వాత పరిశీలిద్దామని, ముందుగా అన్ని స్థానిక సంస్థల్లో ఎన్నికలు నిర్వహిద్దామని స్పష్టం చేశారు. మేయర్ ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించాలని, పాత విధానంలో ఒక్క డిప్యూటీ మేయర్ పదవికే పరిమితం - మిగతా 2 లో

# సంపాదకీయం

## అర్థమవుతోందా ట్రంప్.. ఒడిస్సీ సందేశం!



ఎప్పుడూ కయ్యానికి కాలుదువ్వే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇటీవల ఓ చల్లటి కబురు చెప్పారు. ఇరాన్‌తో యుద్ధం త్వరలో ముగిసిపోతుందన్నదే ఆ చక్కటి మాట! అంతర్జాతీయ సమాజం కోరుకుంటున్నదే అది కదా! ఆ యుద్ధ పరిసమాప్తినే సమస్త దేశాలూ ఆకాంక్షిస్తున్నాయి. ప్రపంచ ప్రజలూ అందుకోసమే ప్రతీక్షిస్తున్నారు. కళారూపాలు ఆ ఆరాటాన్నే వ్యక్తం చేస్తున్నాయి, ప్రతిబింబిస్తున్నాయి. ఇదిగో, ఈ మధ్యే విడుదలై ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోన్న హాలీవుడ్ చిత్రం 'ఒడిస్సీ' కూడా మానవాళి అభిమతాన్ని చెప్పకనే చెప్పింది: యుద్ధం వద్దు, శాంతి ముఖ్యం. ఇంతకుముందు 'ఇంటర్ స్టెల్లార్', 'ఓపెన్ హైమర్' వంటి సినిమాలతో చలనచిత్ర జగత్తులో తనకంటూ ఒక విశిష్ట స్థానాన్ని సృష్టించుకున్న క్రిస్టోఫర్ నోలన్ ఈ 'ఒడిస్సీ' దర్శకుడు. మౌఖిక సంప్రదాయంలో ప్రజల నోళ్లలో నానుతున్న ఒక గ్రీక్ పుక్కిటపురాణాన్ని తన 'ఒడిస్సీ'కి కథగా నోలన్ ఎంచుకున్నాడు. అసలు నిజంగా ఉన్నాడో లేడో తెలియని ప్రాచీన గ్రీక్ వాగ్గేయకారుడు హోమర్ మూడువేల సంవత్సరాల క్రితం రాసినట్టు చెబుతున్న 'ఒడిస్సీ' అనే కావ్యం ఈ నాటి అత్యాధునిక డిజిటల్ ప్రపంచంలో ఐమాక్స్ ఫార్మాట్‌లో చలనచిత్రంగా ప్రపంచవ్యాప్తంగా సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇదొక కళాత్మక విచిత్రం. సౌందర్యాత్మక విచిత్రమది. నోలన్ 'ఒడిస్సీ'లో ఉగ్రూతలూగించే దృశ్యాలు లేవు. భయంకరమైన యుద్ధాలు లేవు. సినిమా విజయానికి సాధారణంగా కావలసిన పటాటోపం కూడా ఏమీ లేదు! అయినప్పటికీ, లేదా అందువల్లే ఈ 'ఒడిస్సీ'కి ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. ఇందుకు ఒక కారణం అంతకుముందు తెలిసినా తెలియకపోయినా స్వభావరీత్యా కథ సార్వజనీనం కావడమే. ఆ కథ ప్రతి దేశ చరిత్రతోనూ ఎంతో కొంత ప్రాసంగికత కలిగి ఉండడం మరో కారణం. మరీ ముఖ్యంగా ఈ చిత్ర కథనంతో ప్రేక్షకులు ఏదో ఒక దశలో తమను తాము గుర్తించగలగడం! జీవితంలో చాలా సాధించేశాం అనుకున్న తర్వాత ఇంకా ఏముంది సాధించడానికి అన్న మీమాంస మొదలవుతుంది, లేదా జీవన పోరాటంలో మన చుట్టూ ఉన్న మనవాళ్లు చివరివరకూ ఉంటారని ఆశిస్తే వారంతా పరిస్థితుల ప్రాబల్యం వల్ల ఆకస్మికంగా మనకు దూరం కావచ్చు. విజయ తీరాలు దాటేసిన తర్వాత ఒంటరిగా మిగిలిపోవచ్చు, ఎటుపోవడానికీ పాలుపోని సమయంలో అనూహ్యంగా ఎవరో వచ్చి కాసింత బాసటగా నిలవచ్చు. జీవితంలో ఏదో సాధించడానికి ఎక్కడెక్కడికో ఒంటరి ప్రయాణం చేస్తుంటే ఇంటివాళ్ల పరిస్థితి జ్ఞప్తికి వచ్చి మానసికంగా అశాంతికి గురి కావచ్చు; తీరా ఇంటికి వచ్చాక మనవాళ్లకు మనమే సుదూరతీరాల నుంచి వచ్చిన అపరిచితుల్లా కనిపించవచ్చు... ఈ దశలన్నిటినీ 'ఒడిస్సీ' చిత్రంలోని కథానాయకుడు ఒడిస్సియస్ అనుభవిస్తాడు. ఇటువంటి అనుభవాలు ఆధునిక జీవితంలో సైతం మనకూ ఎదురుకావచ్చు. అటువంటి స్థితిలోనే ప్రేక్షకులు ఒడిస్సియస్‌లో తమను తాము చూసుకుంటారు. ఆ పాత్రతో తాదాత్మ్యం చెందుతారు.

# వెలుగులోకి అరుదైన జీవి



**మొదటిపేజీ తరువాయి -** వైపు నడిపించింది. సాధారణంగా చేపలకు ఉండే లక్షణాలకు పూర్తిగా భిన్నంగా, అచ్చం వానపాములా కనిపించిన ఓ చిన్న జీవి భారత్-నేపాల్ సరిహద్దు ప్రాంతంలో ఓ బోరుబావి నుంచి బయటకు వచ్చింది. 2024లో సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ కావడంతో శాస్త్రవేత్తల దృష్టి దానిపై పడింది. పూర్తిగా చీకటిగా ఉండే భూగర్భ జలాల్లో ఈ జీవి బయటపడటంతో ఇది ఇంతవరకు గుర్తించని కొత్త జాతి కావచ్చని పరిశోధకులు అనుమానించారు. ఈ వింత చేపకు శాస్త్రవేత్తలు 'గంగ్గైఇక్తిస్ ఇండోనేపాలికస్' అనే పేరు పెట్టారు. గంగానది పేరుతో దీనికి 'గంగ్గైఇక్తిస్' అనే పేరు పెట్టినట్లు పరిశోధకులు తెలిపారు. దాదాపు నాలుగు సెంటీమీటర్ల పొడవు ఉండే ఈ చేపకు కళ్లు చాలా చిన్నగా ఉంటాయి. భూగర్భంలో ఎలాంటి వెలుతురు లేకపోవడంతో చూపు అవసరం లేకపోవడమే ఇందుకు కారణమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ చేపకు పెద్ద రెక్కలు లేవు. నీటితో నిండిన మట్టి పొరలు, భూగర్భంలోని తడి ప్రాంతాల్లో వానపాములా శరీరాన్ని మెలితిప్పుకుంటూ కదులుతుంది. బయటకు చూస్తే వానపాములా కనిపించినప్పటికీ, మైక్రో-సీటీ స్కానింగ్, జన్యు విశ్లేషణల ద్వారా ఇది పూర్తిగా భిన్నమైన చేప జాతి అని పరిశోధకులు నిర్ధారించారు. ఇది 'చౌధురిడే' కుటుంబానికి చెందిన కొత్త జాతిగా గుర్తించారు. ఈ అరుదైన చేపను పట్టుకోవడం మాత్రం పరిశోధకులు చాలా శ్రమించారు. బోరుబావులను గుర్తించి వాటి యజమానుల అనుమతి తీసుకొని పరిశోధకులు నీటిని చేతులతో బయటకు తోడారు. సుమారు 2,000 లీటర్ల నీటిని బయటకు తీసిన తర్వాత మొదటి చేప కనిపించింది. అయితే అది గాయపడి వెంటనే చనిపోయింది. మరో 500 లీటర్ల నీటిని తోడిన తర్వాత రెండో చేప లభించింది. అదే పూర్తి స్థితిలో లభించిన నమూనా కావడంతో దానిని ఈ కొత్త జాతికి 'హోలోటైప్'గా శాస్త్రవేత్తలు గుర్తించారు. ముంబైకి చెందిన ఠాక్రే వైల్డ్‌లైఫ్ ఫౌండేషన్, కొల్హాపూర్‌లోని శివాజీ యూనివర్సిటీ, చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌కు చెందిన షాంఘై సింక్రోట్రాన్ రేడియేషన్ ఫెసిలిటీ, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు చెందిన పరిశోధకులు కలిసి ఈ అధ్యయనం నిర్వహించారు. ఈ పరిశోధన వివరాలు 'జూకీస్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. ఇండో-గంగా మైదానాల్లో, గంగానది పరివాహక ప్రాంతంలో గుర్తించిన తొలి భూగర్భ జల చేపగా దీన్ని పరిశోధకులు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో సాధారణంగా కనిపించిన ఓ వీడియో చివరకు శాస్త్రవేత్తలను భూమి లోపల దాగి ఉన్న అరుదైన జీవ వైవిధ్యాన్ని కనుగొనేలా చేసింది. కోట్లాది మంది జీవనానికి నీరు, ఆహారం, ఉపాధిని అందించే గంగానది పరివాహక ప్రాంతంలో ఇలాంటి వింత జీవి బయటపడటం శాస్త్రవేత్తలకు ఆసక్తికరమైన పరిణామంగా మారింది. సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చిన ఈ ఆవిష్కరణ ఇప్పుడు ప్రపంచ శాస్త్రీయ వర్గాల దృష్టిని ఆకర్షిస్తోంది.

## 5జీతో వేగం.. 6జీ పైనా భారత్ దృష్టి

**మొదటిపేజీ తరువాయి -** నివేదిక పేర్కొంది. ప్రస్తుతం కవరేజీ గ్యాప్ 5 శాతానికి పడిపోవడంతో అసలు సవాల్ కవరేజీ నుంచి వినియోగం, స్వీకరణ వైపు మారిందని తెలిపింది. స్మార్ట్‌ఫోన్ల ధరలు, డిజిటల్ నైపుణ్యాల కొరత, ఆన్‌లైన్ భద్రతపై నమ్మకం వంటివి మొబైల్ ఇంటర్నెట్ వాడకానికి ప్రధాన అవరోధాలుగా ఉన్నాయని వివరించింది. ఈ సవాళ్లను అధిగమించేందుకు భారత్ చేస్తున్న ప్రయత్నాలను నివేదిక ప్రశంసించింది. 'భారత్‌నెట్', 'ప్రధానమంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరత అభియాన్ (పీఎంజీదిశ)' వంటి పథకాలను ఉదాహరణగా పేర్కొంది. పీఎంజీదిశ ద్వారా ఇప్పటికే 6.4 కోట్ల మంది గ్రామీణ పౌరులకు డిజిటల్ నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చినట్లు గుర్తు చేసింది. అదే సమయంలో డిజిటల్ నమ్మకాన్ని పెంపొందించడం కూడా భారత్‌కు ఆర్థిక ప్రాధాన్యతగా మారుతోందని, 2026 నాటికి ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీపై చేసే ఖర్చు 11.7 శాతం పెరుగుతుందని అంచనా వేసింది. ఇందుకు దేశంలో అమలవుతున్న డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం దోహదపడుతోందని తెలిపింది. టెక్నాలజీలో స్వావలంబనపై భారత్ దృష్టి సారించిందని, 'ఆత్మనిర్భర్ భారత్' విధానం ఇందుకు నిదర్శనమని నివేదిక పేర్కొంది. బీఎస్ఎన్ఎల్ దేశీయంగా అభివృద్ధి చేసిన 4జీ టెక్నాలజీని వాడటం, దానిని 5జీకి అప్‌గ్రేడ్ చేసుకునే వీలుండటం గొప్ప విషయమని తెలిపింది. అంతేకాకుండా భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని భారత్ ఇప్పటికే 6జీ స్పెక్ట్రమ్ రోడ్‌మ్యాప్‌ను కూడా ప్రకటించడం దాని దీర్ఘకాలిక ప్రణాళికకు అద్దం పడుతోందని వివరించింది. 5జీ, కృత్రిమ మేధ (ఏఐ), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటివి తయారీ, సేవల రంగాల్లో ఉత్పాదకతను గణనీయంగా పెంచుతాయని నివేదిక అంచనా వేసింది.

## 'ఆపరేషన్ సిందూర్'పై డిస్కవరీ చానల్ డాక్యుమెంటరీ

**మొదటిపేజీ తరువాయి -** సృష్టిస్తోంది. ఆగస్టు 15న ప్రసారమైన "డీక్లాసిఫైడ్: ఆపరేషన్ సిందూర్" అనే ఈ డాక్యుమెంటరీతో ఉలిక్కిపడిన పాకిస్థాన్, ఈ డాక్యుమెంటరీపై, భారత్‌పై ఎదురుదాడికి దిగింది. పహల్గామ్ దాడికి ప్రతీకారంగా భారత సాయుధ దళాలు అత్యంత రహస్యంగా నిర్వహించిన ఈ ఆపరేషన్ వివరాలను ఈ డాక్యుమెంటరీ కళ్లకు కట్టింది. పాకిస్థాన్ సైన్యానికి చెందిన మీడియా విభాగం 'ఇంటర్-సర్వీస్ పబ్లిక్ రిలేషన్స్' (ఐఎస్‌పీఆర్) ఈ డాక్యుమెంటరీపై స్పందిస్తూ, ఇది భారత్ సృష్టించిన కల్పిత కథనమని ఆరోపించింది. ఈ ఆపరేషన్ వంద శాతం విజయవంతమైందన్న భారత వాదనలను అది తోసిపుచ్చింది. అయితే, ఆపరేషన్ సిందూర్ అనంతరం పాక్ సైన్యం తీవ్రంగా నష్టపోయిందని, ఆ పరాభవాన్ని కప్పిపుచ్చుకోవడానికే పాక్ ఉన్నతాధికారులు ఇటువంటి దూకుడు ప్రదర్శిస్తున్నారని భారత అధికారులు విశ్లేషిస్తున్నారు. ఈ ఆపరేషన్ ధాటికి లష్కరే తోయిబా, జైషే మహ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి ఉగ్రవాద సంస్థలు తమ శిక్షణా కేంద్రాలు, ప్రధాన కార్యాలయాలతో పాటు కీలక మౌలిక వసతులను, కేడర్‌ను భారీగా కోల్పోయాయి. తాజాగా విడుదలైన ఈ డాక్యుమెంటరీ పాకిస్థాన్ పాత గాయాలపై కారం చల్లినట్లయిందని రక్షణ రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో, డాక్యుమెంటరీ ప్రామాణికతను ప్రశ్నిస్తూ సోషల్ మీడియా వేదికగా నిరంతర ప్రచార దాడులు నిర్వహించాలని ఐఎస్‌పీఆర్‌కు ఆదేశాలు అందినట్లు భారత నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్ జరిగినప్పటి నుంచి భారత్‌పై పాకిస్థాన్ ఒక 'సమాచార యుద్ధాన్ని కొనసాగిస్తోందని, అందులో భాగంగానే సోషల్ మీడియా హ్యాండిల్స్ ద్వారా తప్పుడు కథనాలు, మార్ఫింగ్ వీడియోలను ప్రచారం చేసే ప్రమాదముందని నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నాయి.

## బీసీల జనాభా లెక్కలు తేల్చి సామాజిక న్యాయం కల్పించాం

**మొదటిపేజీ తరువాయి -** జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాజిక న్యాయం చేస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. నేత, గీత కార్మికులకు పెన్షన్లు ఇవ్వాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని సీఎం తెలిపారు. బీసీల జనాభా లెక్కలు తేల్చి సామాజిక న్యాయం అందించిన తొలి ప్రభుత్వం తమదేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రతిపక్షంలో ఉన్న కేటీఆర్, హరీశ్‌రావు ప్రభుత్వంపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆక్షేపించారు. రాష్ట్రంలో కరవు రావాలని కోరుకుంటూ అఘోరాలతో చేతబడులు చేయించారని ఆరోపించారు. పాత దొరల పాలన మళ్లీ రావడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వొద్దని ప్రజలను కోరారు. గత బీఆర్ఎస్ పాలనపై సీఎం రేవంత్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'నాడు గొర్రెలు, బర్రెలు, చేపలు పంపిణీ చేసి.. రాజ్యం వాళ్లు ఏలుతూ, మనల్ని కుల వృత్తులకే పరిమితం చేయాలని చూశారు' అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ సీఎం అయితే ఆయన కొడుకు కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్, అల్లుడు హరీశ్ రావు మంత్రి అయ్యారని.. అదే రేవంత్ సీఎం అయితే బీసీ నేత మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ చీఫ్, సీతక్క, వాకిటి శ్రీహరి మంత్రులయ్యారని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ, చాకలి ఐలమ్మ మనుమరాలికి కీలక పదవులు ఇచ్చి ఉద్యమకారులను గౌరవించామని తెలిపారు. రాబోయే డీలిమిటేషన్ తర్వాత 117 సీట్లతో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## ఈసీ లక్షలాది ఓట్లను తొలగించింది



**మొదటిపేజీ తరువాయి -** తెలంగాణలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం (ఈసీ) విచక్షణారహితంగా లక్షలాది ఓట్లను తొలగించిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ముసాయిదా ఓటరు జాబితా విడుదలైన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలోని బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించలేదని, ఈ ఓట్ల తొలగింపు ప్రక్రియ వల్ల పేదలు, వలస కార్మికులే ఎక్కువగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2002 నాటి ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకోవడం ఆచరణ సాధ్యం కాదని, పాత రికార్డులను సాకుగా చూపుతూ పౌరుల ఓటు హక్కును నిరాకరించడం సరైన పద్ధతి కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఎలాంటి పక్కా కారణాలు లేకుండా సుమారు 73 లక్షల ఓట్లను తొలగించారని, మరో 92 లక్షల ఓట్లను అనుమానిత జాబితాలో చేర్చారని మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. నియోజకవర్గాల పునర్విభజన, పోలింగ్ కేంద్రాల మార్పుల వల్ల తలెత్తిన సాంకేతిక సమస్యలు ఈ గందరగోళానికి కారణమయ్యాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సీబీఐ, ఈడీల తరహాలోనే ఎన్నికల సంఘాన్ని కూడా తన 'పాకెట్ సంస్థ'గా మార్చుకుందని ఆయన తీవ్రంగా విమర్శించారు.

## అక్టోబర్‌లోగా స్థానిక సంస్థల ఎన్నికలు

**మొదటిపేజీ తరువాయి -** కావాలని నిర్ణయం తీసుకుంది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు ఉండదని, ప్రస్తుతం అమల్లో ఉన్న రిజర్వేషన్లే కొనసాగుతాయని స్పష్టం చేసింది. బీసీ రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు కేబినెట్‌కు వివరించారు. ప్రస్తుతం ఉన్న 13 జెడ్పీలను జిల్లాల పునర్విభజనకు అనుగుణంగా 28 జిల్లా పరిషత్‌లుగా ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. మొత్తం 57 అజెండా అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఉద్యోగాల కల్పన, పరిశ్రమలు, ఐటీ, ఇంధనం, పర్యాటక రంగాలకు సంబంధించిన కీలక ప్రతిపాదనలపై నిర్ణయాలు తీసుకున్నారు. 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్‌పై కీలక నిర్ణయం తీసుకున్నారు. బీసీ విద్యార్థులకు కోచింగ్ సెంటర్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు బిల్లు, ఉన్నత విద్యలో ఫీజుల నిర్ణయానికి కొత్త కమిషన్ బిల్లుపై చర్చించింది. మంత్రివర్గ అజెండా అంశాలపై చర్చ పూర్తయిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ పరిణామాలపై మంత్రులు, అధికారులతో చర్చించారు. ద్రవ్యోల్బణం పెరుగుతున్న నేపథ్యంలో ధరల నియంత్రణకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో వస్తున్న నెగిటివ్ కామెంట్లపై ధీటుగా స్పందించాలని సూచించారు. మద్యం బ్రాండ్లకు పిచ్చిపిచ్చి పేర్లు పెట్టకుండా కమిటీ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అక్రమంగా కంటైనర్లలో ఇసుక తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.


## స్థానిక ఎన్నికల్లో కూటమి పార్టీలతో కలిసి బరిలోకి దిగుతాం

**మొదటిపేజీ తరువాయి -** సమావేశంలో మాట్లాడిన ఆయన, స్థానిక ఎన్నికల సమన్వయ బాధ్యతలను పర్యవేక్షించేందుకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నేతృత్వంలో ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కూటమి ధర్మాన్ని పాటిస్తూనే వార్డు స్థాయి నుంచి ప్రతి గ్రామంలోనూ కమలం జెండా ఎగిరేలా, స్థానిక పదవులను దక్కించుకునేలా ప్రణాళికలతో ముందుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధి ఫలాలను, మన్ కీ బాత్ వేదికగా వ్యక్తమయ్యే సందేశాలను ప్రతి ఇంటా ప్రచారం చేయాలని సూచించారు. అలాగే విశాఖ అభివృద్ధి గురించి ప్రస్తావిస్తూ... దక్షిణ కోస్తా రైల్వే జోన్ సాధనతో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకున్నామని, ప్రస్తుతం అది లాభాల దిశగా ప్రయాణిస్తోందని పేర్కొన్నారు. పోలవరం నీటిని విశాఖ ప్రాంతానికి అందించే పనులు కూడా వేగవంతమయ్యాయని వివరించారు.

## పసిబిడ్డతో అసెంబ్లీకి విజయ్ పార్టీ ఎమ్మెల్యే

**మొదటిపేజీ తరువాయి -** నెలల వయసున్న తన బిడ్డను ఎత్తుకుని సభా కార్యక్రమాలకు హాజరవుతున్నారు. ఈ ఉదంతంపై సామాజిక మాధ్యమాల్లో మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో పల్లవి తన బిడ్డను సహాయకురాలి పర్యవేక్షణలో ఉంచి, విరామ సమయాల్లో పసికందు బాగోగులు చూసుకుంటున్నారు. అయితే, ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు పసిబిడ్డను తీసుకువచ్చి అసౌకర్యం కలిగిస్తున్నారంటూ కొందరు ఆమెపై విమర్శలు గుప్పిస్తున్నారు. మరోవైపు, ఒక తల్లిగా పసిబిడ్డను సంరక్షించుకుంటూనే, ప్రజాప్రతినిధిగా తన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తున్నారంటూ పలువురు ఆమెకు మద్దతు తెలుపుతున్నారు. ఈ విమర్శలపై ఎమ్మెల్యే పల్లవి స్పందించారు. "బిడ్డకు కొన్ని నెలలే వయసే కావడంతో ఇంట్లో వదిలి రావడం సాధ్యం కాదు. ఒక తల్లిగా నా బాధ్యతలను, ఎమ్మెల్యేగా నా విధులను ఏకకాలంలో నిర్వర్తించడంలో ఎలాంటి తప్పు లేదు. నేను కేవలం నా కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నాను తప్ప, ఎవరికీ ఇబ్బంది కలిగించాలనే ఉద్దేశం నాకు లేదు. వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోకుండా సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ చేయడం సరికాదు" అని ఆమె స్పష్టం చేశారు.

## అర్జున అవార్డు గ్రహీతలకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు



**మొదటిపేజీ తరువాయి -** ప్రతిష్ఠాత్మక అర్జున అవార్డులకు ఎంపికైన తెలంగాణ క్రీడాకారులు, షట్లర్ పుల్లెల గాయత్రి గోపీచంద్, షూటర్ ధనుష్ శ్రీకాంత్‌లకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. క్రీడా రంగంలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన వీరిద్దరూ తెలంగాణతో పాటు దేశానికే గర్వకారణమని ఆయన కొనియాడారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. "క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభతో అర్జున అవార్డులకు ఎంపికైన గాయత్రి, ధనుష్ తెలంగాణకు గర్వకారణం" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వీరితో పాటు 2025 సంవత్సరానికి గాను జాతీయ క్రీడా పురస్కారాలు గెలుచుకున్న విజేతలందరికీ ఆయన తన శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీడా రంగంలో వారు చూపిన పట్టుదల, నిబద్ధత, కఠోర శ్రమ యువ క్రీడాకారులకు ఎంతో స్ఫూర్తిదాయకమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్తులో వారు మరిన్ని విజయాలు సాధించి, మరెన్నో ప్రతిష్ఠాత్మక పురస్కారాలు అందుకోవాలని ఆయన మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా వర్ల రామయ్య, దళవాయి రమ



**మొదటిపేజీ తరువాయి -** ఈ మేరకు సిఫార్సులతో కూడిన దస్త్రాన్ని ఆమోదం కోసం రాజ్ భవన్‌కు పంపింది. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఉన్న పండుల రవీంద్రబాబు, జాకియా ఖానమ్‌ల పదవీకాలం ముగియడంతో ఈ రెండు స్థానాలు ఖాళీ అయ్యాయి. ఈ నేపథ్యంలో అధికార టీడీపీ, పార్టీకి సుదీర్ఘ కాలంగా సేవలందిస్తున్న ఇద్దరు నేతలకు అవకాశం కల్పించింది. దళిత వర్గానికి చెందిన వర్ల రామయ్య పార్టీలో కీలక నేతగా, గతంలో ఆర్టీసీ ఛైర్మన్‌గా పనిచేశారు. పార్టీ వాయిస్‌ను బలంగా వినిపించడంలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. 2009లో తిరుపతి లోక్‌సభ స్థానం నుంచి ఆయన పోటీ చేశారు. మరోవైపు, అనంతపురం జిల్లాకు చెందిన దళవాయి రమాదేవి బీసీ (వడ్డెర) సామాజిక వర్గానికి చెందిన నాయకురాలు. రెండు దశాబ్దాలుగా ఆమె పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం అనంతపురం పార్లమెంట్ అంగన్‌వాడీ సంఘం అధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్నారు. ఆమె కుటుంబం మొదటి నుంచి టీడీపీకి అండగా నిలుస్తోంది. 2021లో అనంతపురం కార్పొరేటర్‌గా పోటీ చేసిన రమాదేవి, 2024 సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి విశేషంగా కృషి చేశారు. సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని, పార్టీకి విధేయంగా ఉన్న సీనియర్ నేతకు, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న మహిళా నేతకు పదవులు ఇవ్వడం ద్వారా టీడీపీ అధిష్ఠానం స్పష్టమైన సందేశం పంపినట్టయింది. ప్రస్తుతం ఈ ఫైల్ గవర్నర్ పరిశీలనలో ఉండగా, ఆయన ఆమోదముద్ర వేయగానే వీరి నియామకం అధికారికంగా ఖరారు కానుంది.

## మేము అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి ఒక ఎకరం భూమి ఇస్తాం



**మొదటిపేజీ తరువాయి -** లేని పేదలకు ఎకరం చొప్పున ఇస్తామని ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భూమి అంటే కేవలం వ్యాపార లావాదేవీలే కావచ్చు కానీ, పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు భూమి, అడవి అంటే పంచప్రాణాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు చేపట్టినా ముందుగా పేదల అసైన్డ్ భూములనే లాక్కుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సోదరులు, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల దోపిడీ, రాక్షస పాలన సాగుతోందని ఆరోపించారు. ప్రభుత్వం దాదాపు 30 వేల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కుందని, ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పినట్లుగా పేదల అసైన్డ్ భూములపై వారికే పూర్తి యాజమాన్య హక్కులు కల్పించాలని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి 'మేకవన్నె పులి' లాంటి వారని... ఆయన చెప్పేది సామాజిక న్యాయం అయితే, చేసేది ఆటవిక న్యాయమని విమర్శించారు. కేబినెట్ తో పాటు ప్రభుత్వ సలహాదారులు, ఆర్టీఐ కమిషనర్ల నియామకాల వరకు బడుగు, బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అగ్రవర్ణాలకు ఒక న్యాయం, పేదలకు మరొక న్యాయం నడుస్తోందని మండిపడ్డారు.

## మంత్రి పొంగులేటి తక్షణమే రాజీనామా చేయాలి: హరీశ్ రావు

**రాత్రికి రాత్రే అనేక కాలనీలను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చారని మండిపాటు**

**పెద్ద తప్పు చేసి క్షమాపణల చెబితే ప్రజల బాధలు తీరవని వ్యాఖ్య**

**కల్యాణలక్ష్మి పథకాన్ని సంతానలక్ష్మి పథకంగా మార్చేశారని మండిపాటు**



సమస్యలను పరిష్కరించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త చిక్కులు సృష్టిస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరి పిచ్చోడి చేతిలో రాయిలా తయారైందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాత్రికి రాత్రే అనేక కాలనీలను 22ఏ నిషేధిత భూముల జాబితాలో చేర్చడం వల్ల సామాన్య ప్రజలు నరకం చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 22ఏ నిషేధిత భూముల జాబితాను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 22ఏ నిషేధిత భూముల వ్యవహారంలో జరిగిన పెద్ద తప్పిదానికి నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంత్రిని పదవి నుంచి తొలగించకపోతే... ముఖ్యమంత్రి, మంత్రులు కలిసే ఈ భూదందా చేశారనే అనుమానాలు ప్రజల్లో మరింత బలపడతాయని వ్యాఖ్యానించారు. పెద్ద తప్పు చేసి ఇప్పుడు క్షమాపణలు చెబితే ప్రజల బాధలు తీరవని, అసలు ఈ భూములను నిషేధిత జాబితాలో చేర్చమని ఆదేశించింది ఎవరో సమాధానం చెప్పాలని నిలదీశారు. ప్రభుత్వం చేసిన తప్పులను అధికారుల మీదికి నెట్టి తప్పించుకోవాలని చూడటం సరికాదని, వారు ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్ కూడా పనిచేయడం లేదని విమర్శించారు. భూములను నిషేధిత జాబితాలో పెట్టింది ప్రభుత్వమే కాబట్టి, ప్రజల నుంచి మళ్లీ దరఖాస్తులు తీసుకోకుండా వెంటనే ఆ జాబితా నుంచి తొలగించాలని హరీశ్ రావు స్పష్టం చేశారు. 2008లోనే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం యూఎల్సీని రద్దు చేయడంతో ఆ స్థలాలు పట్టా భూములుగా మారాయని... అలాగే జీఓల ద్వారా మినహాయింపు పొందిన హెచ్ఎండీఏ, హుడా భూములను కూడా ఇప్పుడు 22ఏ లో చేర్చి రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల ప్రజలను వేధిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో కల్యాణలక్ష్మి పథకం 'సంతానలక్ష్మి'గా మారిపోయిందని, పెళ్లి సమయానికి అందాల్సిన సాయం పిల్లలు పుట్టిన తర్వాత గానీ రావడం లేదని ఎద్దేవా చేశారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, తప్పు చేసిన కాంగ్రెస్ నేతలను చట్టపరంగా బాధ్యులను చేస్తామని హెచ్చరిస్తూ, 22ఏ భూముల అంశంపై కేసీఆర్ నాయకత్వంలో అసెంబ్లీ వేదికగా పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు.

# కర్నూలును కరువు జిల్లాగా ప్రకటించాలి

రాష్ట్రంలో 18 జిల్లాలో కరువు అసెంబ్లీలో కరువుపై చర్చలేదు

రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి

కరువు నివారణ చర్యలు చేపట్టి - రైతుల రుణాలు రద్దుచేయాలి

పాలకులు మొద్దు నిద్ర వీడండి

రాముని పేరుతో బీజేపీ నాయకులు దోపిడి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య




**కర్నూలు** : కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 50వేలు చెల్లించాలని, రాయలసీమ లోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని, కరువు నివారణ చర్యలు చేపట్టి తెలంగాణా తరహాలో రైతుల రుణాలు మాఫీ చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. మొదట జిల్లా పరిషత్ నుండి కలెక్టరేట్ వరకు బారి ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో అగ్రభాగాన ప్రజానాట్యమండలి కళాకారుడు దప్పు మాణిక్యం వేసిన రైతు ఆత్మహత్య వేషాధారణ ప్రజలను ఆలోచింప చేసింది. అనంతరం కలెక్టరేట్ వద్ద సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య అధ్యక్షతన కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళన కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో కరువు విలయతాండవం చేస్తుంటే పాలకులు మొద్దు నిద్రపోతున్నారని, మొద్దు నిద్ర వీడండని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత రెండు నెలలుగా వర్షాలు లేక రైతు వేసిన పంట మొలవక ఇబ్బందులు పడుతుంటే ఏ ఒక్క ప్రజా ప్రతినిధి అయినా రైతుల పొలాల వైపు చేశారా అని ప్రశ్నించారు. కరువు వస్తే ఒక్క రైతుకే కాదు దాని ప్రభావం అన్ని సంస్థలపై ఉంటుందన్నారు. 20 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా,15 సంవత్సరాలు ప్రధాన ప్రతిపక్ష నేతగా పనిచేసిన చంద్రబాబు నాయుడు కు రాయలసీమ సమస్యలు తెలియవా అన్నారు. కర్నూలు జిల్లాలో వేదవతి, గుండ్రేవుల, ఆర్డీఎస్, ప్రాజెక్టులతో పాటు, హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టుకు అంతర్గత కాలువలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు 2019 నుండి 2024 వరకు అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పట్టించుకోలేదన్నారు. మీరు అధికారంలోకి వచ్చిన 2024 తరువాత పెండింగ్ ప్రాజెక్టులకు ఎంత నిధులు కేటాయించారో చెప్పాలన్నారు. కేంద్రంలో మోడీ - రాష్ట్రంలో చంద్రబాబు నాయుడులు విమానాల్లో తిరగడం తప్పే ఏమి చేయలేదు అన్నారు . తుంగభద్రలో నుండి ఏపీకి వస్తున్న నీటిని కర్నాటక వాసులు జలచౌర్యంకు పాల్పడుతున్నారని దానిని అరికట్టాలన్నారు. రాయలసీమకు చంద్రబాబు నాయుడు చేసింది ఏమిలేదన్నారు, తెలంగాణా ప్రభుత్వం తరహాలో రైతుల రెండు లక్షల రుణాలు రద్దుచేయాలని కోరితే పట్టించుకోవడం లేదని అదే ఆదానీ, అంబానీల లాంటివారి బ్యాంకు రుణాలు మాత్రం రద్దు చేస్తారని రైతుల రుణాలు మాఫీ చేయడానికి వారికి చేతులు రాలేదన్నారు. రైతు బరోసా రూ.50 వేలు ఇవ్వాలని, పంట నష్టపోయిన వారికి ఎకరాకు రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలుగు ప్రజలకు మోడీ చేసింది ఏమి లేదన్నారు. ప్రత్యేక హటరీదా, ప్రత్యేక ప్యాకేజీ, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజి ఇవ్వలేదన్నారు. ఆగస్టు 15న మోడీ ఎర్రకోట సాక్షిగా దేశంలో దిమాగీ నక్సలైట్స్ పెరిగిపోయారనడం, ఆయనకు జెంజిలతో ఆయనకు వెన్నులో వనుకు మొదలైనట్లు ఉందని ఎద్దేవ చేశారు. దేశంలో ఎన్డీఏ పాలన పూర్తిగా విఫలం చెందిందన్నారు. ఎక్కడ ఒక్క ప్యాక్టరీ కట్టలేదని, 10 వేల మందికి ఎక్కడ ఉద్యోగాలు కల్పించలేదన్నారు. దేశంలో రూపాయి విలువ మరింత పతనం అయిందన్నారు. 2014 నుండి ఇంతవరకు 4,50,000 లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడినట్లు ఆయన తెలిపారు. రాముని పేరుతో దోపిడి చేస్తున్నారని విమర్శించారు. 1400 కోట్ల రూపాయలు దోచుకుని దానికి లెక్కలు చేపట్టం లేదన్నారు. దేశంలోని సహజసంపద, ఖనిజ సంపదను ముఖ్యంగా ఆరావలి అడవులు, కర్రెగుట్టలు అందులో దాగి ఉన్న సహజ సంపద, ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్నారని విమర్శించారు. సెప్టెంబర్ 1 న మార్పు రావాలి - మార్పు కావాలి అన్న నినాదంతో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కె.రామాంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య మాట్లాడుతూ జిల్లాలో కరువు విలయతాండవం చేస్తుందన్నారు. జిల్లాలో రైతుల పంటలను పరిశీలించామని రైతులు తీవ్ర ఆవేదనలో ఉన్నారన్నారు. జిల్లా మంత్రి, ప్రజాప్రతినిధులు ఎవరూ కూడా రైతుల సమస్యలను పట్టించుకోలేదన్నారు. ముఖ్యమంత్రి జిల్లాకు రెండు సార్లు వచ్చినా రైతుల సమస్యలపై స్పందించ లేదన్నారు. జిల్లాను కరువుజిల్లాగా ప్రకటించకపోతే ప్రజాప్రతినిధుల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, ఏపీ రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాధంలు ప్రసంగించారు. అనంతరం డిఆర్ఓ వెంకట నారాయణమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్.మునెప్ప, ఎన్.లెనిన్ బాబు, కార్యవర్గ సభ్యులు రామకృష్ణారెడ్డి, నభి రసూల్,మద్దిలేటి శెట్టి,లలితమ్మ,శ్రావణి రాజాసాహెబ్, రంగన్న, కారుమంచి, శ్రీనివాసులు, రాజు, భాస్కర్ యాదవ్ , విరూపాక్షి,సుదర్శన్, ఏపీ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు మనోహర్ మాణిక్యం, అజయ్ బాబు, జిల్లా అధ్యక్షులు క్రిష్ణయ్య, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గిడ్డమ్మ,నగర కార్యదర్శి భారతి,కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సోమన్న, షాబీర్ బాష, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శులు వెంకట్రాముడు, నాగరాజు, సిపిఐ నగర సహాయ కార్యదర్శులు సి.మహేష్,డి. శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు భద్ర కుమార్, అన్వర్,బీసన్న,ఈశ్వర్, నల్లన్న, వివిధ ప్రజా సంఘాల నాయకులు,ఎఅ శాఖా కార్యదర్శులు, అన్ని మండలాల కార్యదర్శులు,నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, కార్మికులు, పెద్దఎత్తున తరలివచ్చారు.

# జర్నలిస్టులకు రైల్వే రాయితీని పునరుద్ధరించండి

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు ఏపీయూడబ్ల్యూజే వినతి



**కర్నూలు** : కరోనా సమయంలో రద్దు చేసిన జర్నలిస్టు రైల్వే రాయితీని పునరుద్ధరించాలని కోరుతూ మంగళవారం కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కే. రామ్మోహన్ నాయుడును ఏపీయూడబ్ల్యూజే కర్నూలు జిల్లా నేతలు కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి రైల్వే రాయితీ సమస్యపై చర్చించారు. కరోనా కారణంగా 2020 మార్చిలో రైల్వే శాఖ రైళ్ళను పునః ప్రారంభించినపుడు అన్ని రాయితీలను రద్దు చేసినట్లు వివరించారు. రైళ్లన్నీ పట్టాలెక్కిన ఆనంతరం పలు రాయితీలను పునరుద్ధరించారు. అయితే ఒక్క జర్నలిస్టు రాయితీ మాత్రం రద్దు నుంచి మినహాయింపునకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశం పై ప్రధాని తో చర్చించి రైల్వే రాయితీ తిరిగి కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ విషయంపై కేంద్ర మంత్రి మాట్లాడుతూ జర్నలిస్టు రైల్వే రాయితీ పై ఇప్పటికే చర్యలు ప్రారంభమయ్యాయని తెలిపారు. మరో సారి రైల్వే మంత్రితో చర్చిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు బీజాపా ప్రభుత్వం ఎల్లపుడు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఏపీయూడబ్ల్యూజే కర్నూలు జిల్లా అధ్యక్షుడు, IJU ఎగ్జిక్యూటివ్ సభ్యుడు ఈ ఎన్ రాజ్, జాతీయ సమితి సభ్యులు ఎన్వీ సుబ్బయ్య, నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండప్ప, రాష్ట్ర సమితి సభ్యుడు కృష్ణారెడ్డి, యూనియన్ నాయకులు మల్లికార్జున, మధు తదితరులు ఉన్నారు.

# హత్య కేసులో ముగ్గురు ముద్దాయిలు అరెస్టు

నేరానికి ఉపయోగించిన రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్ సైకిల్ 3 సెల్‌ఫోన్లు స్వాధీనం.

**కర్నూలు** :

అరెస్టు కాబడిన ముద్దాయిల వివరాలు :

1) షేక్ ఇమ్రాన్ , (38 సం), గనిగల్లీ , కర్నూలు టౌన్

2) మహమ్మద్ జవాద్, (25 సం) 1 టౌన్ ఏరియా , కర్నూలు టౌన్.

3) ఇర్ఫాజ్ (27 సం) మొగల్ పుర వీధి , కర్నూలు టౌన్.

కర్నూలు ఒకటవ పట్టణం పోలీస్ స్టేషన్ పరిధిలోని కర్నూలు టౌన్, మాసుం బాష దర్గా సమీపంలోని టీ స్టాల్ వద్ద 07.08.2026 వ తేదిన అర్ధరాత్రి సుమారు ఒంటి గంటల కాలమపుడు షేక్ ఇంతియాజ్ అనే వ్యక్తి ని, ముద్దాయిలు చంపాలనే ఉద్దేశ్యంతో అతని పై దాడిచేసి, అతడి చాతిపై గుద్ది, అతడి తలపై బండ రాయి తో విచక్షణారహితంగా మోది, తీవ్రమైన రక్తగాయములు కలిగించి చంపగా , అతడి తమ్ముడు షేక్ ఇలియాస్ ఫిర్యాదు మేరకు కర్నూల్ 1 టౌన్ పోలీస్ వారు Cr.No.78/2026 u/s 103,49 r/w 3(5) గా అదే రోజు కేసు నమోదు చేసినారు. పై కేసులో ముద్దాయిల కోసం జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు, కర్నూల్ డిఎస్పీ ఖ.ఎ. రాఘవేంద్ర గారి ఆధ్వర్యంలో, జి. మారుతి శంకర్, పోలీస్ ఇన్స్పెక్టర్, కర్నూలు 1 టౌన్ మరియు వీ.తబ్రేజ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కోడుమూరు సర్కిల్ మరియు సిబ్బందిని బృందాలుగా నియమించి గాలింపు చర్యలను చేపట్టడం జరిగింది. తదుపరి రాబడిన సమాచారం మేరకు, కర్నూలు 1 టౌన్ 17.08.2026 వ తేదీన మధ్యాహ్నం 3.30 గంటల కాలం అప్పుడు కర్నూలు టౌన్ జొహరాపురం పక్క మసీద్ వద్ద పై తెలిపిన 3, 4 ముద్దాయిలను అరెస్ట్ చేసి, ఘా.3 ముద్దాయి వద్ద నేరానికి ఉపయోగించిన ఒక మొబైల్ ఫోన్‌ను,4 ముద్దాయి వద్ద నేరానికి ఉపయోగించిన 40-ఈ-09803 రిజిస్ట్రేషన్ నంబరు గల రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్ సైకిల్‌ను స్వాధీనము చేసుకున్నారు. 17.08.2026 వ తేదీన సాయంత్రం 6.30 గంటల కాలం అప్పుడు కర్నూలు టౌన్ జొహరాపురం



ఇందిరమ్మ గృహాల వద్ద పై తెలిపిన ఘా.2 ముద్దాయిని అరెస్ట్ చేసి అతడి వద్ద నుండి నేరానికి ఉపయోగించిన ఒక మొబైల్ ఫోన్ ను, స్వాదినము చేసుకున్నారు.ఈకేసు దర్యాప్తు పురోగతిలో ఉన్నది.పై ముగ్గురు ముద్దాయిలను గౌరవనీయ జేఎఫ్ సీఎం కర్నూలు కోర్టు నందు హాజరుపరచగా, వారు ముగ్గురిని తేదీ 1.9.2026 వరకు జ్యూడిషియల్ కస్టడీకి రిమాండ్ చేయడం జరిగింది.ఈ కేసును సత్వరం ఛేదించిన పోలీసు అధికారులను మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందించినారు.

# దేశంలోనే కర్నూలు డ్రోన్ సిటీ మొట్ట మొదటిది

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్‌తో ఓర్వకల్లు డ్రోన్ సిటీకి శ్రీకారం

ఓర్వకల్లు డ్రోన్ సిటీలో సమగ్ర డ్రోన్ ఎకోసిస్టమ్ అభివృద్ధే లక్ష్యం

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



**కర్నూలు** : దేశంలోనే కర్నూలు డ్రోన్ సిటీ మొట్ట మొదటిది అని, డ్రోన్ టెక్నాలజీలో కర్నూలు జిల్లాను జాతీయ స్థాయి హబ్‌గా అభివృద్ధి చేస్తామని, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. మంగళవారం ఓర్వకల్లు మండలం పాలకొలను వద్ద ఉన్న కర్నూలు డ్రోన్ సిటీలో ఏర్పాటు చేసిన డ్రోన్ ఎగ్జిబిషన్ స్టాల్స్ ను తిలకించిన అనంతరం అక్కడే ఏపి డ్రోన్ పరిశ్రమ సిఈఓ ల రౌండ్‌టేబుల్ సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలిపే లక్ష్యంతో కర్నూలులో డ్రోన్ సిటీని ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని కేంద్ర మంత్రి వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్‌తో ఓర్వకల్లు డ్రోన్ సిటీకి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. 2024 లో అమరావతిలో జరిగిన డ్రోన్ సమ్మిట్ లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కర్నూలు లో డ్రోన్ సిటీ ఏర్పాటు చేయాలనే ఆలోచన చేశారన్నారు.. ఇది ఆయన ముందు చూపుకు నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. ఎఐ , మెషిన్ లెర్నింగ్, క్వాంటమ్ టెక్నాలజీ, డ్రోన్ టెక్నాలజీ వంటి భవిష్యత్ సాంకేతికతలను ప్రోత్సహించడంలో, ముఖ్యమంత్రి ఎపుడూ ముందుంటారని మంత్రి తెలిపారు.తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. మౌలిక వసతుల కల్పన, దేశీయ అంతర్జాతీయ సంస్థలను ఆకర్షించడమే లక్ష్యంగా డ్రోన్ సిటీని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఓర్వకల్లు డ్రోన్ సిటీలో తయారీ, పరిశోధన, శిక్షణ, టెస్టింగ్, సర్టిఫికేషన్, సేవలను అనుసంధానించి సమగ్ర డ్రోన్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. విజయవాడ వరదల్లో డ్రోన్ల వినియోగం ద్వారా వరద బాధిత ప్రాంతాలకు సహాయక సామగ్రిని వేగంగా చేరవేసి సేవలు అందించవచ్చని రుజువు చేసిందన్నారు. ఓర్వకల్లు డ్రోన్ సిటీని దేశంలోనే అత్యుత్తమ సమగ్ర డ్రోన్ హబ్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, క్వాసి డీజీసీఏ తదితర సంస్థల సమన్వయంతో శాండ్‌బాక్స్, టెస్టింగ్, సర్టిఫికేషన్ వంటి సదుపాయాలను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. స్టోన్స్ నుంచి డ్రోన్ల దిశగా అనే లక్ష్యంతో ఓర్వకల్లును దేశంలోనే అత్యుత్తమ డ్రోన్ తయారీ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. డ్రోన్ సిటీలో వినూత్న సాంకేతిక పరిష్కారాలతో ప్రత్యేక సాండ్ బాక్స్ ఫెసిలిటీ ఏర్పాటు చర్యలు కొనసాగుతు న్నాయన్నారు. డ్రోన్ పరిశ్రమ సూచనలను పరిగణనలోకి తీసుకుంటూ బి వోల్స్ (దృష్టి పరిధికి ఆవల)సాంకేతికత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సివిల్ ఏవియేషన్ రంగానికి అనుగుణంగా డ్రోన్ పరిశ్రమను భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా బలోపేతం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయన్నారు.రానున్న 10 సంవత్సరాల్లో దేశంలో 100 కొత్త విమానాశ్రయాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ప్రస్తుతం రోజుకు సుమారు 5 లక్షల మంది విమాన ప్రయాణాలు చేస్తున్నారన్నారు.. భవిష్యత్‌లో మరో 1,700 విమానాలు రానున్న నేపథ్యంలో డ్రోన్ రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాని మోదీ లక్ష్యాలకు అనుగుణంగా డ్రోన్ పరిశ్రమను కీలక రంగంగా అభివృద్ధి చేసేందుకు డ్రోన్ రూల్స్ పి.ఎల్.ఐ దిగుమతి నియంత్రణలు వంటి చర్యలు చేపట్టినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. బి.వి.ఎల్. ఓ. యస్, యూ.టి.ఎమ్ వ్యవస్థల అభివృద్ధితో పాటు ఆమోదాలు, సర్టిఫికేషన్లు, లైసెన్సుల ప్రక్రియను డిజిటలైజ్ చేసి కాలపరిమితితో కూడిన అనుమతుల వ్యవస్థను సులభతరం చేస్తున్నామన్నారు. దేశీయ తయారీ, ఆవిష్కరణలు, యువతకు ఉపాధి, డ్రోన్ ఆధారిత సేవలే ప్రధాన లక్ష్యాలన్నారు. డ్రోన్ పరిశ్రమలో సర్టిఫికేషన్, అనుమతులు, లైసెన్సింగ్ సమస్యలను పరిష్కరించేందుకు ఈ.జి.సి.ఏ వ్యవస్థను మూడు నెలల్లో మెరుగుపరుస్తామని కేంద్ర మంత్రి తెలిపారు. ఎకా 2.0 ద్వారా దరఖాస్తుల స్థితి, అనుమతుల ప్రక్రియను పూర్తిగా డిజిటలైజ్ చేస్తామన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి, ప్రతి మూడు నెలలకు పురోగతిని సమీక్షిస్తామని వెల్లడించారు. దేశంలో బలమైన డ్రోన్ తయారీ వ్యవస్థ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. పిఎల్ ఐ పథకం ద్వారా ఉత్పత్తి, పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామన్నారు. వ్యవసాయం, వైద్యం, లాజిస్టిక్స్, కార్గో, నిఘా, శాంతిభద్రతల్లో డ్రోన్ల వినియోగాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. 6 లక్షలకు పైగా గ్రామాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి గ్రామానికి కనీసం ఒక డ్రోన్ అందుబాటులోకి వస్తే భారీ మార్కెట్ అవకాశాలు ఏర్పడతా యన్నారు. డ్రోన్ విడిభాగాల దేశీయ తయారీ, స్వదేశీ సాంకేతికతపై దృష్టి సారించి ప్రభుత్వం--పరిశ్రమల సమన్వయంతో భారత్‌ను ప్రపంచ స్థాయి డ్రోన్ తయారీ, వినియోగ కేంద్రంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. డ్రోన్ విడిభాగాల స్వదేశీ తయారీని ప్రోత్సహించి సమగ్ర ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి తెలిపారు. ప్రస్తుతం 30--35 శాతం మాత్రమే ఉన్న స్వదేశీకరణను పెంచేందుకు ఐఐటీ లు, ఐఐటి లు, పరిశ్రమలు, పరిశోధనా సంస్థలతో కలిసిఆర్.డి , ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమాన యాన మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రటరీ పునీత్ కన్సల్, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ జాయింట్ డైరెక్టర్ జనరల్ భరత్ భూషణ్, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ డీడీజీ అజిత్ కోశాయ్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ తులసి రామన్, డ్రోన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు శ్రీ స్మిత్ షా, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, డ్రోన్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గీతాంజలి శర్మ, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, ఎమ్మార్వో విద్యాసాగర్, ఎంపీడీవో నాగ అనసూయ, హుసేనాపురం సింగిల్ విండో చైర్మన్ పాలకోలను సుధాకర్ రెడ్డి, కాంట్రాక్టర్ పూసులూరు ప్రభాకర్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు,వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రహదారుల పరిశుభ్రతకు ప్రాధాన్యత

3 మెకానికల్ రోడ్ స్వీపర్ వాహనాల వినియోగం

రాత్రింబవళ్లు ప్రధాన రహదారులలో పరిశుభ్రత

నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



**కర్నూలు** : కర్నూలు నగరంలోని ప్రధాన రహదారులను పరిశుభ్రంగా ఉంచేందుకు 3 మెకానికల్ రోడ్ స్వీపర్ వాహనాలను వినియోగిస్తూ రాత్రింబవళ్లు శుభ్రపరిచేలా చర్యలు చేపట్టినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. గతంలో రాత్రిపూట మాత్రమే కొన్ని ప్రధాన రహదారులను శుభ్రపరిచేవారని, ఇకపై పగలు, రాత్రి 16 గంటలు శుభ్రపరిచేలా అదనపు సిబ్బందిని నియమించినట్లు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం వై.జంక్షన్ వద్ద పెద్దపాడు రోడ్డులో మెకానికల్ రోడ్ స్వీపర్ వాహనం పనితీరును కమిషనర్ పరిశీలించారు.అనంతరం శ్రీనివాస నగర్, గుత్తి పెట్రోల్ బంక్, ఓమెగా ఆసుపత్రి ఎదురు రోడ్డు, మారుతి నగర్ ప్రాంతాల్లో పీజీఆర్ఎస్ ఫిర్యాదులకు సంబంధించిన ప్రదేశాలను పరిశీలించారు. పరిమళ నగర్‌లోని అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేశారు.పర్యటనలో ఏసీపీ నాగరాజు, టీఏఈ ఖాసిం వలి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఆలీంబాష, హుస్సేన్, ఏ.శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# యూటీఆర్సీ చర్య ఫాలోఅప్ సమావేశం




**కర్నూలు** : కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అండర్‌ట్రయల్ రివ్యూ కమిటీ (ఫాలోఅప్) తదుపరి చర్య సమావేశం జైళ్ల అధికారులతో, జైళ్లను సందర్శించే న్యాయ వాదులు లాయర్స్ మరియు పారా లీగల్ వాలంటీర్లతో నిర్వహించబడింది. ఈ సమావేశంలో విచారణలో ఉన్న ఖైదీల కేసుల స్థితిగతులను సమీక్షించారు. దీర్ఘకాలంగా విచారణలో ఉన్న కేసులు, బెయిల్‌కు అర్హత కలిగిన ఖైదీలు, బెయిల్ పొందిన అనంతరం విడుదలకు సంబంధించిన అంశాలు తదితర విషయాలపై సమగ్రంగా చర్చించారు. అర్హత కలిగిన విచారణ ఖైదీలకు న్యాయ సహాయం అందించడం, వారి కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలి ంచడం, అవసరమైన సందర్భాల్లో సంబంధిత న్యాయస్థానాల దృష్టికి సమస్యలను తీసుకెళ్లడం వంటి చర్యలను చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా, జైళ్ల అధికారులు, జైలు సందర్శన న్యాయవాదులు మరియు ౹ాఎలు సమన్వయంతో పనిచేసి, విచారణ ఖైదీలకు వారి చట్టపరమైన హక్కులు, బెయిల్ అవకాశాలు మరియు ఉచిత న్యాయ సేవల గురించి అవగాహన కల్పిం చాలని సమావేశంలో సూచించారు. విచారణ ఖైదీల హక్కుల పరిరక్షణకు, వారికి సత్వర న్యాయం అందించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# దివ్యాంగుల సమస్యలు పరిష్కారం చేయాలని కేంద్ర మంత్రికి వినతి. తెదేపా నేత ఎల్లప్ప



**కర్నూలు** : కర్నూలు ఎంపీ కార్యాలయం నందు కేంద్రం పౌర విమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ను తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లప్ప వినతి పత్రం ఇవ్వడం జరిగింది ప్రధానంగా విమానాల్లో ప్రయాణం చేయడానికి విభిన్న ప్రతిభావంతులకు రైల్వే పాసులు మాదిరిగా విమాన పాసులు కల్పించినట్లయితే అనేకమంది విభిన్న ప్రతిభవంతులు వాళ్ళ జీవితంలో ఒక్కసారి అయినా విమానంలో ప్రయాణం చేశామని ఆనందం ఉంటుందని అందుకు అవకాశం కల్పించాలని రాయితీతో కూడిన పాసులు ఇవ్వాలని అదేవిధంగ విమానయాన శాఖలో బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేసి విభిన్న ప్రతిభావంతుల జీవితాల్లో వెలుగు నివ్వాలని కోరారు. . దీనికి కేంద్ర మంత్రి స్పందిస్తూ త్వరలో అన్ని పరిశీలించి మీకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని ఎల్లప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సురేష్ నాయుడు తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల విభాగం జిల్లా అధ్యక్షులు కుమ్మరి మద్దిలేటి, ప్రధాన కార్యదర్శి మక్బుల్ భాష పాల్గొన్నారు.

# ఈనెల 19 న ద్వాదశ రాసులకు సంబంధించిన శివలింగాల ప్రతిష్ట






**కర్నూలు** : ఈనెల 19 న ద్వాదశ రాసులకు సంబంధించిన శివలింగాల ప్రతిష్ట కార్యక్రమం జరుగునని పతంగి లక్ష్మీనారాయణ శర్మ తెలిపారు.నగరం లోని బెంగుళూరు రోడ్డు నందు ఉన్న రాగమయూరి గ్రీన్ ల్యాండ్ నందు శివలింగాల ప్రతిష్ట కార్యక్రమాలు జరుగునని భక్తులు హాజరు కావాలని ఈ కార్యక్రమం మనసంస్థ నారాయణ ప్రత్యంగిర వేద పాఠశాల లో జరుగునని తెలిపారు. ఈసందర్భంగా ధర్మ మాట్లాడుతూ ఈనెల 15 నుండి శివలింగాల ప్రతిష్ట కార్యక్రమం జరుగుతున్న దని ఇందులో భాగంగా నే 19 న ఉదయం 10 గంటల నుండి శివలింగాల ప్రతిష్ఠ కార్యక్రమాలు జరుగునని కర్నూలు ప్రజలుపాల్గొని ప్రతిష్ఠా కార్యక్రమంలో హాజరు కావాలని కోరారు.

# ఘోర రోడ్డు ప్రమాదం 8 మంది కూలీలు మృతి

**ఎదురెదురుగా ఢీకొన్న పికప్ వాహనం, ట్రక్**

**32 మందికి తీవ్రగాయాలు**

**డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోవడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా వెల్లడి**



మధ్యప్రదేశ్‌లో మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కూలీలతో వెళ్తున్న వాహనం అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో 8 మంది కూలీలు మృతి చెందారు. మరో 32 మంది గాయపడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు, అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, భిండ్-గ్వాలియర్ జాతీయ రహదారిపై చిమ్కా గ్రామం సమీపంలో మంగళవారం రాత్రి సుమారు 1 గంట సమయంలో ఈ ప్రమాదం జరిగింది. గ్వాలియర్‌లో వ్యవసాయ పనులు పూర్తి చేసుకున్న కూలీలు, ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరీలో ఉన్న తమ గ్రామానికి తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అయితే, జాతీయ రహదారిపై ఉన్న పశువులను తప్పించబోయి డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోవడంతో ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమిక విచారణలో తేలిందని పోలీసులు పేర్కొన్నారు.వాహనం అదుపుతప్పి ఎదురుగా వస్తున్న డంపర్ ట్రక్కును ఢీకొట్టిందని గోహద్ చౌరాహా పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ రామ్‌నరేశ్ యాదవ్ తెలిపారు. ప్రమాద దాటికి వాహనం తీవ్రంగా దెబ్బతిందని, అందులోని పలువురు కూలీలు వాహనంలోనే చిక్కుకుపోయారని ఆయన చెప్పారు. ఘటన సమయంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందగా, ముగ్గురు ఆసుపత్రికి తరలిస్తుండగా ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారందరినీ వెంటనే గోహద్‌లోని ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. తీవ్రంగా గాయపడిన వారిని గ్వాలియర్‌కు పంపించారు. అయితే, ఆవును కాపాడే ప్రయత్నంలోనే ఈ ప్రమాదం జరిగిందని, ఈ ప్రమాదంలో గాయపడిన కూలీ పేర్కొన్నారు. కాగా, ఈ ప్రమాదం చీఎ-719పై రహదారి భద్రత, హైవేపై సంచరించే పశువుల సమస్యపై మరోసారి తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తింది.మరోవైపు, ఈ ఘటనపై ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ స్పందించారు. ప్రమాదంలో 8 మంది చనిపోవడంపై విచారణ వ్యక్తం చేశారు. మృతులు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని, ప్రమాదంలో మరణించిన ఉత్తర్‌ప్రదేశ్ పౌరుల మృతదేహాలను వారి సొంత జిల్లాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు అలాగే, గాయపడిన వారికి సరైన చికిత్స అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని తెలిపారు.జమ్మూ, శ్రీనగర్ జాతీయ రహదారిపై పారామిలిటరీకి చెందిన మినీ ట్రక్కు, మరో వాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఐదుగురు సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో సహా కనీసం ఏడుగురు వ్యక్తులు గాయపడ్డారని అధికారులు తెలిపారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించామని, వారి పరిస్థితి నిలకడగా ఉందని పేర్కొన్నారు.ఉత్తర్‌ప్రదేశ్‌లోని అలీగఢ్‌లో రోడ్డు ప్రమాదం జరిగింది. ట్రక్కు అదుపుతప్పి పాదచారులపైకి దూసుకెళ్లిన ఘటనలో పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టర్‌తో సహా ముగ్గురు మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారని పోలీసులు తెలిపారు. అలీగఢ్-హత్రాస్ రోడ్డుపై సోమవారం మధ్యాహ్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ట్రక్కు డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయి, రోడ్డు పక్కన నిలబడి ఉన్న వారిని ఢీకొట్టాడని పోలీసులు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న పోలీసు అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోవడానికి దారితీసిన పరిస్థితులపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. విచారణ నిమిత్తం ట్రక్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మరణించిన ముగ్గురి మృతదేహాలను పోస్ట్‌మార్టం పరీక్ష కోసం పంపినట్లు పేర్కొన్నారు.

# భర్తతో గర్భం దాల్చిన ప్రియురాలు

**తట్టుకోలేక హతమార్చిన ప్రియుడు**

**పచ్చని కాపురంలో చిచ్చు పెట్టిన అప్పు**

**భర్తను వదిలేసి వస్తానని ప్రియుడికి మాటిచ్చిన మహిళ**

**ఎంతకీ రాకపోవటంతో ఆమెపై కక్ష పెంచుకుని హతమార్చిన నిందితుడు**



జీవితంలో వేసే ఒక్క తప్పటడుగు ఎన్నో అనర్థాలకు దారితీస్తుంది. హాయిగా సాగుతున్న జీవితాన్ని గందరగోళంలోకి నెట్టేయడమే కాదు, అసలు జీవితమే లేకుండా చేస్తుంది. ప్రేమించి పెళ్లిచేసుకున్న భర్త ఉండగానే మరో వ్యక్తికి దగ్గరైన ఆ ఇల్లాలు భర్తను కూడా వదిలేసి వస్తానని ప్రియుడికి మాటిచ్చింది. ఎంతకీ ఆమె రాకపోగా మరోసారి గర్భం దాల్చడంతో తట్టుకోలేకపోయాడు. తనను మోసం చేసిందని కక్షగట్టిన ఆ ప్రియుడు ఏం చేశాడు ప్రియురాలిపై ఎలా పగ తీర్చుకున్నాడనే విషయం ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలం కొట్రకు చెందిన అనూష అదే గ్రామానికి చెందిన నారుమల్ల చెన్నయ్యను ఆరేళ్ల క్రితం ప్రేమ పెళ్లి చేసుకుంది. ఇద్దరూ వేర్వేరు పనులు చేసుకుంటూ ఉన్నంతలో హాయిగా బతుకుతున్నారు. అయితే కుటుంబ అవసరాల కోసం ఆ జంట చేసిన అప్పు వారి కుటుంబంలో చిచ్చుపెడుతుందని ఊహించలేకపోయారు. మధ్యలో దూరిన మూడో వ్యక్తి వారి పచ్చని సంసారంలో చిచ్చుపెట్టాడు. కక్షగట్టి మరీ అనూష ప్రాణాలు తీశాడు.చెన్నయ్య కుటుంబానికి రూ.లక్ష అప్పుగా ఇచ్చిన శ్యాంపురి రాములు ఆ డబ్బుల వసూలు కోసం పదే పదే వారి ఇంటికి వచ్చి పోతుండేవాడు. ఈ క్రమంలో అనూషతో చనువు పెరిగి, అది కాస్తా వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఆమె అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్న రాములు భర్తను వదిలేసి వస్తే తాను మంచిగా చూసుకుంటానని నమ్మబలికాడు. అటు భర్త కూడా మరో మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడని అనుమానించిన అనూష, రాములు చెప్పే మాటలకు ఆకర్షితురాలైంది. దీంతో వారి మధ్య బంధం మరింత బలపడింది.ఎప్పటికప్పుడు భర్తను వదిలేసి వస్తానని చెబుతున్న అనూష తనతో రావడం లేదని రాములు కక్ష పెంచుకున్నాడు. మాట్లాడాలంటూ ఆమెను బైక్‌పై ఎక్కించుకుని గ్రామ శివారులోని తన చిన్నాన్న పొలం వద్దకు తీసుకెళ్లాడు. అప్పటికే అక్కడికి తన బంధువు నాయిని శ్రీనుని రప్పించాడు. ఇద్దరూ కలిసి అనూష మెడకు చున్నీ బిగించి హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని వెల్దండ శివారులోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి డీజిల్ పోసి కాల్చేశారు. ఆ తర్వాత పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి నిందితులు లొంగిపోయారు."శ్యాంపురి రాములు అనే వ్యక్తి కల్వకుర్తిలో పని చేస్తున్న అనూషను బైక్‌పైన ఎక్కించుకుని తీసుకువచ్చాడు. కొట్ర నుంచి జేపీ నగర్ మధ్యలో ఉన్న హైవేలో ఓ పొలంలో ఉన్న మామిడి చెట్టు దగ్గర ఆమెను చంపేశాడు. ఆ తర్వాత నాయిని శ్రీనివాస్ సహాయంతో ఆమెను నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లారు. ఆమెను చంపేందుకు ముందుగానే అన్నీ సిద్ధం చేసి పెట్టుకున్నారు. అక్కడకు తీసుకెళ్లి ఆమెను కాల్చేశారు.పనికి వెళ్లిన భార్య ఇంటికి తిరిగి రాకపోవడం, ఫోన్ చేసినా అనూష స్పందించకపోవడంతో భర్త చెన్నయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నిందితులు కూడా స్టేషన్‌కు వచ్చి లొంగిపోయి నేరం అంగీకరించడంతో పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి చూడగా అప్పటికే అనూష పూర్తిగా కాలిపోయి ఎముకలు మాత్రమే మిగిలి ఉన్నాయి. అక్కడే ఉన్న బ్యాగ్, టిఫిన్ బాక్స్ చూసిన భర్త చనిపోయింది తన భార్యేనని గుర్తుపట్టాడు. వివాహేతర సంబంధాలు ఎలాంటి దారుణ పరిస్థితులకు దారితీస్తాయో ఈ ఘటనే ఉదాహరణ. ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్తను కాదనుకుని మరో వ్యక్తిని నమ్మి అతని వెంట వెళ్లిన అనూష చివరికి ప్రాణాలు కోల్పోయింది. చనిపోయేటప్పటికి ఆమె రెండు నెలల గర్భవతి కావడంతో కడుపులోని మరో బిడ్డ కూడా భూమి మీదకు రాకుండానే కన్నుమూసింది."మా పెళ్లై దాదాపు 6 సంవత్సరాలు అవుతుంది. ఇప్పుడు 5 సంవత్సరాల బాబు ఉన్నాడు. ప్రతిరోజూ 7 లేదు 7:30 లోపు ఇంటికి వచ్చేది. ఇంకా రావట్లేదని కల్వకుర్తికి వెళ్లాను. షాప్ దగ్గరికి వెళ్లి చూస్తే అక్కడ కూడా లేదు. షాప్ ఓనర్ ఇంటికి వెళ్లి అడిగాను. అక్కడ కూడా లేదని ఇంటికి వచ్చాను. తర్వాత నేను 100కు డయల్ చేశాను. పోలీసులు ఘటనా స్థలానికి రమ్మని చెప్తే వెళ్లాను. అక్కడ ఉన్న టిఫిన్ బాక్స్‌లు చూసి నా భార్యే అని గుర్తుపట్టాను.

# మూడేళ్ల నిరీక్షణకు తెర - ఏపీలో మళ్లీ డీఎల్, ఆర్సీ కార్డుల జారీ

**రాష్ట్రంలో మూడేళ్లుగా నిలిచిపోయిన డీఎల్, ఆర్సీ కార్డుల పంపిణీకి లైన్ క్లియర్**

**స్మార్ట్ కార్డుల సరఫరా కోసం టెండర్ల ప్రక్రియ పూర్తి**

**అత్యల్పంగా రూ.42.26కే కార్డుల ముద్రణ, కొరియర్ బాధ్యతలు**




రాష్ట్రంలోని వాహనదారులకు రవాణా శాఖ శుభవార్త అందించింది. మూడేళ్లుగా నిలిచిపోయిన డ్రైవింగ్ లైసెన్స్ (డీఎల్), రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్సీ) స్మార్ట్ కార్డుల పంపిణీకి ఎట్టకేలకు మార్గం సుగమమైంది. కార్డుల ముద్రణ, సరఫరాకు సంబంధించిన టెండర్లను రవాణా శాఖ సోమవారం అధికారికంగా ఖరారు చేసింది. గతంతో పోలిస్తే అతి తక్కువ ధరకే ఈ టెండర్ ఖరారు కావడంతో ప్రభుత్వానికి పెద్ద మొత్తంలో నిధులు ఆదా కానున్నాయి. ఇంతకాలం స్మార్ట్ కార్డుల సరఫరా పేరిట గుత్తేదారు సంస్థలు సాగించిన దోపిడీకి రవాణా శాఖ, ఏపీటీఎస్ అధికారులు చెక్‌పెట్టారు.రవాణా శాఖలో డీఎల్, ఆర్సీ కార్డుల సరఫరా కోసం ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ (ఏపీటీఎస్) ఇటీవల టెండర్లు ఆహ్వానించింది. కార్డు సరఫరాతో పాటు, వాటిపై వివరాల ముద్రణ, కార్డుదారుడి ఇంటికి నేరుగా అందించే బాధ్యతలన్నీ గుత్తేదారు సంస్థే చూసుకోవాలనే నిబంధనలు విధించింది. ఈ టెండర్లలో రోస్‌మెర్టా టెక్నాలజీస్, మణిపాల్ పేమెంట్ అండ్ ఐడెంటిటీ సొల్యూషన్స్, వెర్సటైల్ కార్డ్ టెక్నాలజీస్, కలర్‌ప్లాస్ట్ సిస్టమ్స్, సెల్ప్ ఇండియా అనే ఐదు సంస్థలు బిడ్లు దాఖలు చేశాయి. ఇందులో 'రోస్‌మెర్టా టెక్నాలజీస్' సంస్థ అత్యల్పంగా ఒక్కో కార్డుకు కేవలం రూ.42.26 ధర కోట్ చేసింది. దీంతో అధికారులు ఆ సంస్థకే టెండరు ఖరారు చేశారు.గతంలో డీఎల్, ఆర్సీ కార్డుల జారీకి రవాణా శాఖ ఒక్కొక్క దానికి రూ.108 చొప్పున వెచ్చించేది. అహ్మదాబాద్‌కు చెందిన ఓ గుత్తేదారు సంస్థ దాదాపు రెండు దశాబ్దాల పాటు రవాణా శాఖను శాసిస్తూ వచ్చింది. రాష్ట్రమంతా రవాణా శాఖ కార్యాలయాల్లో ప్రింటర్ల ద్వారా కార్డులపై వివరాలు ప్రింట్ చేసుకునేవారు. ఆ ప్రింటర్లకు అవసరమైన రిబ్బన్, కార్డుల లామినేషన్ కోసం రూ.16, స్పీడ్ పోస్టుకు రూ.35 చొప్పున చెల్లించేవారు. ఇలా మొత్తంగా ఒక్కో కార్డుకు రూ.108 ఖర్చయ్యేది. అధికారులు సైతం ఆ సంస్థకే అండగా నిలిచి భారీగా ప్రజాధనాన్ని దోచిపెట్టారు. అయితే, ఇప్పుడు ముద్రణ, కొరియర్ అన్నీ కలిపి రూ.42.26కే గుత్తేదారు సంస్థ బిడ్ దక్కించుకుంది. దీంతో పాత గుత్తేదారుతో పోలిస్తే ఒక్కో కార్డుపై ప్రభుత్వానికి ఇప్పుడు రూ.65కి పైగా ఆదా కానుండటం గమనార్హం.రాష్ట్రంలో ఏటా సగటున 33.6 లక్షల డీఎల్, ఆర్సీ కార్డులు అవసరం అవుతాయి. ఈ కార్డుల జారీ కోసం ప్రభుత్వం వాహనదారుల నుంచి రూ.235 ఫీజుగా వసూలు చేస్తుంది. ఇందులో కార్డు తయారీకి రూ.200, పోస్టల్ ఖర్చుల కింద రూ.35 తీసుకుంటారు. పాత గుత్తేదారుకు డబ్బులు చెల్లించకుండా తీవ్ర జాప్యం చేశారు. దీంతో నెలల తరబడి కార్డుల సరఫరా నిలిచిపోయింది. ఆఖరికి 2023 ఆగస్టు నుంచి స్మార్ట్ కార్డుల జారీ విధానాన్నే పూర్తిగా ఆపేశారు.రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రవాణా శాఖలో ప్రక్షాళన మొదలుపెట్టింది. నిలిచిపోయిన కార్డులను మళ్లీ జారీ చేయాలని నిర్ణయించింది. 2024 అక్టోబరు నుంచి తిరిగి ఫీజుల వసూలు ప్రారంభించింది. ఆధునిక సాంకేతికతతో క్యూఆర్ కోడ్‌తో కూడిన కార్డులు ఇవ్వాలని నిర్ణయించి టెండర్లు పిలిచింది. తాజాగా టెండర్లు ఖరారు కావడంతో కార్డుల పంపిణీ షురూ కానుంది. 2024 అక్టోబరు నుంచి ఇప్పటి వరకు దాదాపు 45 లక్షలకు పైగా కార్డులు పెండింగ్‌లో ఉన్నాయి. మొదట వీటిని జారీ చేస్తారు. ఆ తర్వాత 2023 ఆగస్టు నుంచి 2024 అక్టోబరు మధ్య కాలంలో ఆగిపోయిన 18 లక్షల కార్డులను సైతం లబ్ధిదారులకు అందించేలా రవాణా శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

# కల్తీపై ఉక్కుపాదం.. తెలంగాణలో కొత్తగా 'టీజీ సేఫ్'

**టీజీ సేఫ్ తొలి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అవినాష్ మహంతి**

**ఫుడ్ సేఫ్టీ, డ్రగ్స్ కంట్రోల్ విభాగాలను కలిపి కొత్త అథారిటీ ఏర్పాటు**

**ఆహార, ఔషధాల కల్తీని అరికట్టడమే ప్రధాన లక్ష్యం**




పైలట్ ప్రాజెక్టుగా హైదరాబాద్‌లోని క్యూర్ ఏరియాలో అమలు

తెలంగాణలో ఆహార, ఔషధాల కల్తీని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన 'తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్ (టీజీ సేఫ్)' తొలి కమిషనర్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి అవినాష్ మహంతి బాధ్యతలు స్వీకరించారు. ప్రజారోగ్యాన్ని పరిరక్షించడంతో పాటు, ఆహార పదార్థాలు, నిత్యావసర ఔషధాల నాణ్యత, భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయడమే లక్ష్యంగా ఈ నూతన వ్యవస్థను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది.రాష్ట్రంలో ఫుడ్ లైసెన్సులు పొందిన వ్యాపార సంస్థలు, ఫార్మా కంపెనీల సంఖ్య గణనీయంగా పెరగడంతో పర్యవేక్షణను మరింత పటిష్టం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే, ఇప్పటివరకు వేర్వేరుగా కొనసాగుతున్న ఫుడ్ సేఫ్టీ, డ్రగ్ కంట్రోల్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి 'టీజీ సేఫ్'ను రూపొందించారు. నాణ్యత లేని, కల్తీ ఆహార ఉత్పత్తులతో పాటు నకిలీ ఔషధాల తయారీ, విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవడం ఈ నూతన అథారిటీ ప్రధాన ఉద్దేశ్యం.ఈ రెండు విభాగాల మధ్య సమన్వయాన్ని మెరుగుపరిచి, తనిఖీలను ముమ్మరం చేయడం ద్వారా నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. తొలి దశలో పైలట్ ప్రాజెక్టుగా, ఫుడ్, ఫార్మా వ్యాపారాలు అధికంగా కేంద్రీకృతమై ఉన్న హైదరాబాద్‌లోని క్యూర్ ఏరియాలో ఈ ఏకీకృత వ్యవస్థను అమలు చేయనున్నారు.

# హుస్సేన్‌సాగర్ తీర పర్యాటకం

**అభివృద్ధికి హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్**

**హుస్సేన్‌సాగర్ చుట్టూ కొత్త రూపురేఖలు**

**మార్పులు చేర్పులకు సిద్ధం అవుతున్న హెచ్ఎండీఏ**

**మాస్టర్ ప్లాన్‌కు రూపకల్పన**

**వారం, 10 రోజుల్లో కన్సల్టెన్సీ ఎంపిక - టెండర్లు పిలిచేందుకు ప్రణాళిక**



హైదరాబాద్ మహానగర చరిత్రలో హుస్సేన్ సాగర్‌కు ప్రత్యేక స్థానం ఉంది. ఒకప్పుడు తాగు నీటిని అందించిన ఈ సరస్సు మురికి కూపంగా మారిపోయి ప్రస్తుతం రూపు కోల్పోయింది. దాంట్లో మురుగు కలవకుండా శుద్ధి కేంద్రాలు, మురుగు మళ్లింపు కోసం ప్రత్యేక పైపులైన్ల వ్యవస్థ ఉన్నప్పటికీ నిత్యం వేల గ్యాలన్లు చేరుతూనే ఉండటం బాధాకరం. దాని చుట్టూ పచ్చదనం పెంపు, మురుగు శుద్ధి పకడ్బందీగా నిర్వహణ, కాలుష్య జలాలు కలవకుండా చేయడం తదితర మార్పులు చేర్పులకు హెచ్ఎండీఏ (హైదరాబాద్ మెట్రో పాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ) సిద్ధం అవుతోంది. అందులో భాగంగా ప్రత్యేకంగా మాస్టర్‌ప్లాన్‌ను తయారు చేస్తోంది. వారం, 10 రోజుల్లో కన్సల్టెన్సీ ఎంపికకు టెండర్లు పిలిచేందుకు ప్రణాళికలు సైతం అధికారులు సిద్ధం చేస్తున్నారు.ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న సంజీవయ్య పార్కులో మరింత పచ్చదనం పెంచి అభివృద్ధి చేయనున్నారు. గతంలో అందులో తీర్చిదిద్దిన రోజ్‌గార్డెన్ ఇప్పుడు పూర్తిగా కనుమరుగైంది. ఇలాంటి ప్రత్యేక వనాలను మళ్లీ తీర్చిదిద్దనున్నారు. పార్కుకు వచ్చే పిల్లలు, టూరిస్టుల కోసం ప్రత్యేక థీమ్‌లతో లెర్నింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు.టూరిస్టులను ఆకట్టుకునేందుకు ఎంటర్‌టైన్‌మెంట్ జోన్లను రూపొందించనున్నారు. లేక్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌లో భాగంగా సైక్లింగ్ జోన్‌లు, యోగా సెంటర్లు, ఫుడ్ కోర్టులు, వాకింగ్ ట్రాక్‌లు, కల్చరల్ యాక్టివిటీస్ వంటి కార్యక్రమాల కోసం ప్రత్యేకంగా ప్లాజాలను అందుబాటులోకి తీసుకువస్తారు.ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్, పీవీ నరసింహారావు మార్గ్(నెక్లెస్‌రోడ్), పీపుల్స్ ప్లాజా, లేక్ వ్యూ పార్కు, అంబేద్కర్ విగ్రహం, అమరవీరుల స్మారక చిహ్నం, లుంబినీ పార్కు పరిసర ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేయనున్నారు. రహదారుల అభివృద్ధి, పర్యాటకులకు అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులు ఈ ప్రణాళికలో భాగంగా అందుబాటులోకి రానున్నాయి.హుస్సేన్‌సాగర్ తీరంలో సంజీవయ్య పార్కు, ఎన్టీఆర్ గార్డెన్, లుంబినీ పార్కులు ఉన్నాయి. కొంతకాలంగా ఇవి రూపం కోల్పోయాయి. వీటిల్లో పచ్చదనం నిర్వహణ అంతంత మాత్రంగానే ఉంటోంది. కొత్త ఎంటర్‌టైన్‌మెంట్ కార్యక్రమాలు, థీమ్‌లతో ఈ పార్కులను రీ డిజైన్ చేసేటట్లుగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. లుంబినీ పార్కులో సరికొత్తగా లేజర్ షోను అందుబాటులోకి తీసుకురానున్నారు.మురుగు నీటి నియంత్రణలో భాగంగా హుస్సేన్‌సాగర్‌లో మురుగు నేరుగా కలవకుండా ఎస్టీపీల(సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్) నిర్వహణను మరింత బలోపేతం చేస్తారు. టూరిస్టులను ఆకట్టుకునేలా ఆధునిక వినోద వసతులు, వాకింగ్ ట్రాక్‌లు, గ్రీన్ స్కేపింగ్, పర్యావరణ హిత అర్బన్ డిజైన్లతో పరిసరాలను మరింత ఆకట్టుకునేలా తీర్చిదిద్దనున్నారు.

# ఎన్యూమరేషన్ పత్రాలు తీసుకున్నారు

**కానీ రిటర్న్ ఇవ్వలేదు : రాజధానిలోనే అత్యధికం**

**యాదాద్రి-భువనగిరి జిల్లాలో అత్యల్పం**

**రాష్ట్ర సగటు 21 శాతం - హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల శాతం చాలా ఎక్కువ**

**9,22,229 మంది చనిపోయిన వారు**



ఓటరు నమోదు దరఖాస్తులను వెనక్కి ఇవ్వని వారు రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో అత్యధికంగా (40.99 శాతం) ఉన్నారు. అత్యల్పంగా యాదాద్రి జిల్లాలో (5.68 శాతం) ఉన్నారు. దరఖాస్తులు వెనక్కి ఇవ్వని జిల్లాల్లో హైదరాబాద్ తర్వాత మేడ్చల్ (35.97శాతం), రంగారెడ్డి (34.79శాతం), వికారాబాద్ (20.66శాతం) వరుసగా తొలి 4 స్థానాల్లో నిలిచాయి.రాష్ట్ర సగటు 21 శాతంతో పోలిస్తే జీహెచ్ఎంసీ (గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్) పరిధిలోని హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల శాతం చాలా ఎక్కువగా ఉన్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. మహానగరంలో దరఖాస్తులు వెనక్కి రాకపోవడానికి అనేక కారణాలున్నట్లు అధికారులు భావిస్తున్నారు. గ్రామాల్లోనే ఓటు హక్కు ఉంచుకోవాలి అని అనుకున్న వారు, ఇతర రాష్ట్రాల వారు తమ స్వగ్రామాలకే ప్రాధాన్యం ఇవ్వడం, నకిలీ ఓట్లు కారణాలుగా ఉన్నాయని అంచనా వేస్తున్నారు.గిరిజన, గ్రామీణ ప్రాంతాలు ఎక్కువగా ఉన్న మహబూబాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మెదక్, నల్గొండ వంటి జిల్లాల్లో ఎన్యూమరేషన్ పత్రాలు వెనక్కి ఇవ్వని వారి శాతం చాలా తక్కువగా ఉంది. యాదాద్రి (5.68 శాతం), జనగామ (8.32 శాతం), మహబూబాబాద్ (9.89 శాతం), మెదక్ (9.48 శాతం), నల్గొండ (10.46 శాతం), కుమురం భీం (10.51 శాతం) తొలి ఆరు స్థానాల్లో ఆదర్శంగా నిలిచాయి. ఈ జిల్లాల్లో దాదాపు 90 శాతం మంది ఓటర్లు తమ ఓటు వివరాలను పోలింగ్ బూత్ స్థాయి అధికారుల(బీఎల్‌ఓ)కు సమర్పించారు. చనిపోయిన వారు, చిరునామా లభించని వారు, శాశ్వతంగా వలస వెళ్లిన వారు, డూప్లికేట్ ఓటర్లు తమ దరఖాస్తులను వెనక్కి ఇవ్వలేదని అధికారులు తెలిపారు.ఎన్యూమరేషన్ దరఖాస్తులు వెనక్కి ఇవ్వని వారిలో 9,22,229 మంది చనిపోయిన వారు ఉన్నారు. దీన్నిబట్టి ఏటా సెప్టెంబర్ నుంచి డిసెంబర్ వరకు జరిగే సాధారణ ఓటర్ల జాబితాల సవరణ సందర్భంగా తమ పరిధిలో చనిపోయిన ఓటర్ల పేర్లను బీఎల్‌వో (బూత్ లెవల్ ఆఫీసర్లు)లు తొలగించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు అర్థమవుతోంది. ఇక ప్రాథమిక ఓటర్ల ముసాయిదా జాబితాలో తమ పేర్లు లేని ఓటర్లు సెప్టెంబర్ 16 వరకు అభ్యంతరాలు తెలపవచ్చని సూచించింది. అక్టోబర్ 19న ఓటర్ల తుది జాబితా ప్రకటించనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది.మరోవైపు తొలగించిన ఓట్లు క్యూర్ పరిధిలోనే ఎక్కువగా ఉన్నాయి. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో ఎక్కువ ఓట్లు తొలగిపోయాయి. జూన్ 10 నాటికి అంటే ఎస్ఐఆర్ ప్రారంభం కాకముందు ఉన్న జాబితాలోని ఓటర్ల సంఖ్యతో పోల్చితే అత్యధికంగా హైదరాబాద్‌లోని ముషీరాబాద్‌లో 45.17 శాతం ఓట్లను కేంద్ర ఎన్నికల సంఘం పూర్తిగా తొలగించింది. 40 శాతానికి పైగా ఓట్లు తొలగించిన నియోజకవర్గాలు 12 వరకు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు శాసనసభ నియోజకవర్గంలో 4.3 శాతం ఓట్లు మాత్రమే తొలగిపోయాయి.

# సూక్ష్మ పోషకాలు: ఏవి ఎందుకు అవసరమో తెలుసుకోండి!

**శరీరానికి తక్కువ మోతాదులో అవసరమయ్యే విటమిన్లు, ఖనిజాలే సూక్ష్మ పోషకాలు**

**రోగనిరోధక శక్తి, ఎముకల ఆరోగ్యం, శక్తి ఉత్పత్తికి ఇవి అత్యంత కీలకం**

**విటమిన్ ఎ కంటి చూపుకు, ఐరన్ రక్త వృద్ధికి, కాల్షియం ఎముకల పటిష్టతకు అవసరం**

**సమతుల ఆహారం ద్వారానే ఈ పోషకాలను తగినంతగా పొందడం సాధ్యం**



మన శరీరం ఒక సంక్లిష్టమైన యంత్రం లాంటిది. ఇది సక్రమంగా పనిచేయాలంటే కేవలం పిండిపదార్థాలు, ప్రొటీన్లు, కొవ్వులు వంటి స్థూల పోషకాలు మాత్రమే సరిపోవు. వాటితో పాటు చాలా తక్కువ పరిమాణంలో అవసరమయ్యే విటమిన్లు, ఖనిజ లవణాలు కూడా అత్యంత కీలకం. వీటినే సూక్ష్మ పోషకాలు అని పిలుస్తారు.ఇవి మన శరీరానికి నేరుగా శక్తిని ఇవ్వకపోయినా, జీవక్రియలు సజావుగా సాగడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో, అవయవాల పనితీరులో కీలక పాత్ర పోషిస్తాయి. రోజువారీ ఆహారంలో మనం తీసుకునే పదార్థాల ద్వారానే వీటిని పొందగలం. మన ఆరోగ్యానికి అత్యవసరమైన కొన్ని ముఖ్యమైన సూక్ష్మ పోషకాలు, వాటి ఉపయోగాలు, అవి లభించే ఆహార పదార్థాల జాబితా ఇక్కడ ఉంది.

**విటమిన్లు:**

విటమిన్ ఎ: ఇది కంటి చూపును మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. రేచీకటి వంటి సమస్యలను నివారిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. క్యారెట్లు, గుమ్మడికాయ, చిలగడదుంప, ఆకుకూరల్లో ఇది పుష్కలంగా లభిస్తుంది.

**విటమిన్ బి12:** శరీరంలో ఎర్ర రక్త కణాల తయారీకి, నరాల వ్యవస్థ పనితీరుకు ఇది చాలా అవసరం. డీఎన్ఏ సంశ్లేషణలోనూ దీనిది ముఖ్యమైన పాత్ర. శాకాహారులలో దీని లోపం ఎక్కువగా కనిపిస్తుంది. పాలు, గుడ్లు, చేపలు, మాంసం వంటి వాటిలో ఇది లభిస్తుంది.

**ఫోలేట్ (విటమిన్ బి9):** గర్భిణులకు ఇది అత్యంత ముఖ్యమైన విటమిన్. కణ విభజన, డీఎన్ఏ తయారీ, ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి ఫోలేట్ అవసరం. ఆకుకూరలు, పప్పు ధాన్యాలు, శనగల్లో ఇది సమృద్ధిగా ఉంటుంది.

**విటమిన్ సి:** ఇది ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. చర్మం, ఎముకలు, కండరాలను కలిపి ఉంచే కొల్లాజెన్ తయారీకి ఇది కీలకం. శరీరం ఐరన్‌ను గ్రహించడానికి కూడా సహాయపడుతుంది. ఉసిరి, జామ, నారింజ, నిమ్మ వంటి పండ్లలో ఇది అధికంగా ఉంటుంది.

**విటమిన్ డి:** 'సన్‌షైన్ విటమిన్' అని పిలిచే ఇది, శరీరం కాల్షియంను గ్రహించడానికి చాలా అవసరం. ఎముకలు, దంతాల పటిష్టతకు, కండరాల పనితీరుకు ఇది కీలకం. సూర్యరశ్మి ద్వారా శరీరం దీన్ని తయారు చేసుకుంటుంది. కొవ్వు ఉన్న చేపలు, గుడ్లలోనూ లభిస్తుంది.

**విటమిన్ ఇ:** ఇది కూడా ఒక యాంటీఆక్సిడెంట్. శరీర కణాలను ఫ్రీ రాడికల్స్ నష్టం నుంచి కాపాడుతుంది. చర్మ సౌందర్యాన్ని పెంచుతుంది. బాదం, వేరుశనగ, పొద్దుతిరుగుడు విత్తనాలలో ఇది ఎక్కువగా ఉంటుంది.

**విటమిన్ కె:** రక్తం గడ్డకట్టే ప్రక్రియలో ఇది ప్రధాన పాత్ర పోషిస్తుంది. గాయాలు తగిలినప్పుడు అధిక రక్తస్రావాన్ని నివారిస్తుంది. ఎముకల ఆరోగ్యానికి కూడా ఇది చాలా అవసరం. ఆకుపచ్చని ఆకుకూరలు, బ్రోకలీలో విటమిన్ కె సమృద్ధిగా దొరుకుతుంది.

**ఖనిజాల లవణాలు**

**ఐరన్:** శరీరంలో హిమోగ్లోబిన్ తయారీకి ఐరన్ అత్యంత కీలకం. ఇది ఊపిరితిత్తుల నుంచి శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్‌ను రవాణా చేస్తుంది. దీని లోపం వల్ల రక్తహీనత వస్తుంది. ఆకుకూరలు, పప్పులు, మాంసం, బెల్లంలో ఇది అధికంగా లభిస్తుంది.

**కాల్షియం:** ఎముకలు, దంతాల నిర్మాణానికి, వాటి పటిష్ఠతకు కాల్షియం ప్రధాన ఆధారం. కండరాల సంకోచ వ్యాకోచాలకు, నరాల పనితీరుకు కూడా ఇది అవసరం. పాలు, పెరుగు, నువ్వులు, రాగి వంటి వాటిలో కాల్షియం పుష్కలంగా దొరుకుతుంది.

**మెగ్నీషియం:** శరీరంలో జరిగే వందలాది జీవక్రియలకు మెగ్నీషియం అవసరం. శక్తి ఉత్పత్తి, కండరాలు, నరాల పనితీరును నియంత్రిస్తుంది. గింజలు, విత్తనాలు, ఆకుకూరలలో ఇది సమృద్ధిగా ఉంటుంది.

**జింక్:** రోగనిరోధక వ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి జింక్ చాలా ముఖ్యం. గాయాలు త్వరగా మానడానికి, డీఎన్ఏ, ప్రొటీన్ల సంశ్లేషణకు సహాయపడుతుంది. పప్పులు, గింజలు, మాంసంలో జింక్ లభిస్తుంది.

**అయోడిన్:** థైరాయిడ్ గ్రంథి సరైన రీతిలో పనిచేయడానికి, థైరాయిడ్ హార్మోన్లను ఉత్పత్తి చేయడానికి అయోడిన్ అవసరం. అయోడైజ్డ్ ఉప్పు, సముద్రపు చేపలలో ఇది ఉంటుంది.

**పొటాషియం:** శరీరంలోని ద్రవాల సమతుల్యతను కాపాడటంలో, నరాల సంకేతాలను ప్రసారం చేయడంలో, కండరాల పనితీరులో ఇది సహాయపడుతుంది. అరటిపండు, బంగాళాదుంప, పప్పు ధాన్యాలలో ఇది ఎక్కువగా దొరుకుతుంది.

**సెలీనియం:** ఇది కూడా ఒక యాంటీఆక్సిడెంట్. థైరాయిడ్ పనితీరుకు, కణాలను నష్టం నుంచి కాపాడటానికి సహాయపడుతుంది. చేపలు, గుడ్లు, గింజలలో సెలీనియం లభిస్తుంది.

కాబట్టి, మన రోజువారీ ఆహారంలో రంగురంగుల పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, పప్పు ధాన్యాలు, గింజలు చేర్చుకోవడం ద్వారా ఈ సూక్ష్మ పోషకాలను తగినంతగా పొంది, సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చు. ఆరోగ్యమే మహాభాగ్యం అని గుర్తుంచుకోవాలి.

# పురుగులున్నాయని ఈ పండును పడేస్తున్నారా.. అయితే పెద్ద తప్పు చేసినట్లే.. లభాలు తెలిస్తే..

మేడిపండు.. ఈ పండు గురించి దాదాపు అందరికీ తెలుసు. ఎలాగంటే.. మేడిపండు చూడు..మేలమై ఉండును..పొట్ట విప్పి చూడు పురుగులుండును..అనే వేమన శతకం అందరూ చదివే ఉంటారు. ఈ పండు చూసేందుకు అచ్చం అంజీర పండులాగే ఉంటుంది. కానీ, మేడిపండును విప్పి తినకూడదు. ఎందుకంటే మేడిపండులో పురుగులు ఉంటాయి. కానీ, మేడిపండును ఒక సూపర్ ఫుడ్ అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. మేడి పండు తినడం వల్ల బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అంటున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం. మేడిపండు..దీని హైబ్రిడ్ రకాలను అత్తిపండు, అంజీర అంటారు. మేడిపండు చూడడానికి గుండ్రంగా ఉంటుంది. పచ్చగా ఉన్నప్పుడు కాస్త పుల్లగా, చేదుగా ఉండే మేడి పండు పండిన తరువాత పసుపు రంగులోకి మారుతుంది. అప్పుడు రుచి కూడా తియ్యగా ఉంటుంది. అయితే, నాటు పండయిన మేడిపండ్లలో పురుగులు ఉంటాయి. మేడిపండు..దీని హైబ్రిడ్ రకాలను అత్తిపండు, అంజీర అంటారు. మేడిపండు చూడడానికి గుండ్రంగా ఉంటుంది. పచ్చగా ఉన్నప్పుడు కాస్త పుల్లగా, చేదుగా ఉండే మేడి పండు పండిన తరువాత పసుపు రంగులోకి మారుతుంది. అప్పుడు రుచి కూడా తియ్యగా ఉంటుంది. అయితే, నాటు పండయిన మేడిపండ్లలో పురుగులు ఉంటాయి.మేడి పండ్లు, ఆకులు, బెరడు, వేర్లు ఔషధ సంపదగా పరిగణిస్తారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. కరోనా అనంతరం ప్రజలు మేడిపండును దాని కాండం, ఆకులు, పండ్లను విస్తృతంగా వినియోగించారు. దీని పండ్లు, ఆకులు, బెరడులు అంటువ్యాధులతో పోరాడే గొప్ప శక్తిని కలిగి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. మేడి పండ్లు, ఆకులు, బెరడు, వేర్లు ఔషధ సంపదగా పరిగణిస్తారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. కరోనా అనంతరం ప్రజలు మేడిపండును దాని కాండం, ఆకులు, పండ్లను విస్తృతంగా వినియోగించారు. దీని పండ్లు, ఆకులు, బెరడులు అంటువ్యాధులతో పోరాడే గొప్ప శక్తిని కలిగి ఉంటాయని నిపుణులు



చెబుతున్నారు.అయినప్పటికీ మేడిపండులో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ చాలా ఎక్కువగా ఉంటాయి. రక్తహీనత ఉన్నవారికి చాలా మంచిది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యానికి మంచిది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. పచ్చి పండ్లకు మధుమేహాన్ని దూరం చేసే శక్తి ఉంది. కడుపు నొప్పి విషయంలో నాలుగు పండిన మేడి పండ్లు తినడం వల్ల మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అయినప్పటికీ మేడిపండులో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ చాలా ఎక్కువగా ఉంటాయి. రక్తహీనత ఉన్నవారికి చాలా మంచిది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యానికి మంచిది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. పచ్చి పండ్లకు మధుమేహాన్ని దూరం చేసే శక్తి ఉంది. కడుపు నొప్పి విషయంలో నాలుగు పండిన మేడి పండ్లు తినడం వల్ల మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.మేడిపండులో పురుగులు ఉండడం సర్వసాధారణం. అయితే కొన్ని రకాల పురుగులే ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. అనేక పోషక విలువలు గల ఈ మేడిపండు తినేటప్పుడు జాగ్రత్తగా పురుగులు తీసి తినండి. అంతేగానీ, ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలంగా ఉన్న ఈ పండు తినడం మానకూడదని నిపుణులు చెబుతున్నారు. మేడి పండ్లలో



మంచి మొత్తంలో మెగ్నీషియం ఉంటుంది.మేడిపండులో పురుగులు ఉండడం సర్వసాధారణం. అయితే కొన్ని రకాల పురుగులే ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. అనేక పోషక విలువలు గల ఈ మేడిపండు తినేటప్పుడు జాగ్రత్తగా పురుగులు తీసి తినండి. అంతేగానీ, ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలంగా ఉన్న ఈ పండు తినడం మానకూడదని నిపుణులు చెబుతున్నారు. మేడి పండ్లలో మంచి మొత్తంలో మెగ్నీషియం ఉంటుంది.మేడి పండ్లు తినటం వల్ల అద్భుతమైన శక్తి లభిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీటిని తరచూ తినటం వల్ల వయసు పైబడిన లక్షణాలు బయటపడకుండా ఉంటాయి. వృద్ధాప్య సంకేతాలను దూరం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఊపిరితిత్తుల వ్యాధులు, గొంతు నొప్పి, మంట, విరేచనాలను నయం చేయడానికి కూడా మేడిపండ్లు మంచి మందులా పనిచేస్తుంది. మేడి పండ్లు తినటం వల్ల అద్భుతమైన శక్తి లభిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీటిని తరచూ తినటం వల్ల వయసు పైబడిన లక్షణాలు బయటపడకుండా ఉంటాయి. వృద్ధాప్య సంకేతాలను దూరం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఊపిరితిత్తుల వ్యాధులు, గొంతు నొప్పి, మంట, విరేచనాలను నయం చేయడానికి కూడా మేడిపండ్లు మంచి మందులా పనిచేస్తుంది.

# మీకూ చీటికిమాటికి పట్టరాని కోపం వస్తుందా? కోపాన్ని చిటికెలో మాయం చేసే టిప్స్ ఇవే..

కోపంగా ఉన్నప్పుడు మనం చేసే తప్పులు మళ్ళీ ఎప్పటికీ సరిదిద్దుకోలేని విధంగా డ్యామేజ్ చేస్తాయి. అందుకే ఎక్కువగా కోపం తెచ్చుకోవద్దని పెద్దలు అంటుంటారు. అయినప్పటికీ, చాలా మందికి చిన్న విషయాలకు కూడా కోపం వస్తుంది. కోపంతో అయినవాళ్లపై అరుస్తుంటారు. ఈ రకమైన కోపం చాలా ప్రమాదకరమైనది.. ఒక్కోసారి చిరాకు ఎక్కువగా ఉంటుంది. దీంతో కోపం ముక్కుపైకి వచ్చి తిష్టవేస్తుంది. ఇలా కోపంగా ఉన్నప్పుడు మనం చేసే తప్పులు మళ్ళీ ఎప్పటికీ సరిదిద్దుకోలేని విధంగా డ్యామేజ్ చేస్తాయి. అందుకే ఎక్కువగా కోపం తెచ్చుకోవద్దని పెద్దలు అంటుంటారు. అయినప్పటికీ, చాలా మందికి చిన్న విషయాలకు కూడా కోపం వస్తుంది. కోపంతో అయినవాళ్లపై అరుస్తుంటారు. ఈ రకమైన కోపం చాలా ప్రమాదకరమైనది. అది శాంతిని నాశనం చేస్తుంది. సంబంధాలను కూడా విచ్ఛిన్నం చేస్తుంది. మీరు కూడా అందరిపై ఒకే విధంగా కోపంగా ఉంటారా? ఈ కోపాన్ని ఎలా నియంత్రించుకోవాలా అని ఆలోచిస్తున్నారా? ఈ చిట్కాలు పాటించండి..

### కోపాన్ని నియంత్రించుకోవడానికి చిట్కాలు

**లోతైన శ్వాస తీసుకోవాలి**

కోపాన్ని నియంత్రించడానికి సరళమైన, అత్యంత ప్రభావవంతమైన మార్గం లోతైన శ్వాస తీసుకోవడం. మనం కోపంగా ఉన్నప్పుడు మన శ్వాస వేగం అవుతుంది. ఇది శరీరంలో ఒత్తిడిని మరింత పెంచుతుంది. ఇది మరింత కోపానికి దారితీస్తుంది. కాబట్టి మీరు కోపంగా ఉన్నప్పుడు, ముక్కు ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. తర్వాత మీ నోటి ద్వారా నెమ్మదిగా గాలిని వదిలివేయండి. ఇలా చేయడం వల్ల మెదడుకు ఆక్సిజన్ అందుతుంది. దీనివల్ల కోపం వెంటనే తగ్గుతుంది.

**చల్లటి నీరు తాగాలి**

కోపాన్ని నియంత్రించడానికి మరొక ప్రభావవంతమైన మార్గం చల్లని నీరు తాగడం. కోపం వచ్చినప్పుడు ఒక గ్లాసు చల్లటి నీరు తాగాలి. చల్లటి నీరు శరీర ఉష్ణోగ్రతను, మనస్సును చల్లబరుస్తుంది. అలాగే కోపాన్ని కూడా చల్లబరుస్తుంది.

**హిందీ సప్లిమెంటరీ పరీక్షకు ఒకేఒక్కడు.. ఇన్విజిలేటర్లేమో ముగ్గురు!**

**మౌనంగా ఉండాలి**

కొంతమంది కోపంగా ఉన్నప్పుడు కోపంతో ఏదో ఒకటి మాట్లాడతారు. ఇలా చేయడం వల్ల అయిన వారితో ఉన్న మంచి సంబంధాలు దెబ్బతింటాయి. కాబట్టి కోపంలో తప్పుగా మాట్లాడటం కంటే కోపంగా ఉన్నప్పుడు మౌనంగా ఉండటం మంచిది. కాబట్టి మీకు కోపం వచ్చినప్పుడల్లా మౌనంగా ఉండటం అలవాటు చేసుకోండి. మౌనం మనసును ప్రశాంతపరుస్తుంది.



**అక్కడి నుంచి వెళ్లిపోవాలి**

మీరు చాలా కోపంగా ఉంటే ముందుగా లేచి ఆ ప్రదేశం నుంచి వెళ్లిపోండి. ఎందుకంటే అక్కడ ఉండటం వల్ల కోపం పెరుగుతుంది. కాబట్టి లేచి వెళ్ళిపోవాలి. ఇలా స్థలాలను మార్చడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది. దీని ద్వారా, మీ కోపం కూడా చల్లబడుతుంది.

**మొబైల్ చూడండి**

మీరు మీ మొబైల్ చూడటం ద్వారా కూడా మీ కోపాన్ని నియంత్రించుకోవచ్చు. కోపం తగ్గించుకోవడానికి మీ మొబైల్‌లో ఫన్నీ వీడియోలు చూడండి. ఇది కోపాన్ని తగ్గిస్తుంది. మనస్సును తేలికపరిచి, ప్రశాంతపరుస్తుంది.

**ఇష్టమైన సంగీతాన్ని వినాలి**

కోపాన్ని నియంత్రించుకోవడానికి మరో గొప్ప మార్గం మీకు ఇష్టమైన పాటలను వినడం. ఈ సమయంలో సంగీతం వినడం చాలా మంచి మార్గం. ఇది మీ మనసును ప్రశాంతపరుస్తుంది. మానసిక స్థితిని కూడా మెరుగుపరుస్తుంది.

# ఇంట్లో ఒక చిన్న నెమలి ఈకను పెట్టుకోండి.. మీ సంపద అమాంతం పెరుగుతుంది!



ఇంట్లో నెమలి ఈకలు పెట్టవటం వల్ల ఇంటి అందాన్ని పెంచుతాయి. అయితే, చాలా మంది నెమలి ఈకలు ఇంట్లో ఉంచుకోవచ్చా? లేదా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. అయితే, వాస్తు, జ్యోతిశాస్త్ర ప్రకారం ఇంట్లో నెమలి ఈకలు ఉంటే ఏమౌతుందో తెలుసా..? వాస్తు నిపుణులు ఏం చెబుతున్నారంటే... హిందూ మతంలో నెమలి ఈకను కూడా పవిత్రమైనదిగా భావిస్తారు.. ఎందుకంటే.. దేవతలకు నెమలి ఈకలు అంటే అత్యంత ప్రియమైనవిగా చెబుతుంటారు. లక్ష్మీదేవి, వినాయకుడు, కార్తికేయుడు, ఇంద్రుడు, శ్రీ కృష్ణుడికి నెమలి ఈకలు ఎంతో ఇష్టమని నమ్ముతారు.. ఇంట్లో నెమలి ఈకలు పెట్టవటం వల్ల ఇంటి అందాన్ని పెంచుతాయి. అయితే, చాలా మంది నెమలి ఈకలు ఇంట్లో ఉంచుకోవచ్చా? లేదా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. అయితే, వాస్తు, జ్యోతిశాస్త్ర ప్రకారం ఇంట్లో నెమలి ఈకలు ఉంటే ఏమౌతుందో తెలుసా..? వాస్తు నిపుణులు ఏం చెబుతున్నారంటే చాలా మంది తమ ఇళ్లల్లో అందం కోసం నెమలి ఈకలను ఏర్పాటు చేసుకుంటూ ఉంటారు. అయితే, నెమలి ఈకలు ఇంట్లో ఉంచుకోవడం వల్ల ఆ ఇంటికి ఎంతో మంచిదని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు.. నెమలి ఈకలు ఇంట్లో ఉండడం వల్ల బోలెడు ప్రయోజనాలు పొందవచ్చుంటున్నారు జ్యోతిష్యశాస్త్ర నిపుణులు. దీనిలో ఎంతో శక్తివంతమైన దైవీక గుణాలు ఉంటాయని చెబుతున్నారు. నెమలి ఈకలు ఇంట్లో పెట్టుకోవడం వల్ల ప్రశాంతమైన వాతావరణం ఏర్పడుతుందని, ఇంట్లోని నెగటివ్ ఎనర్జీని దూరం చేస్తాయంటున్నారు జ్యోతిష్యశాస్త్ర నిపుణులు వాస్తు ప్రకారం, ఇంట్లోని వాస్తు లోపాలను వదిలించుకోవడానికి నెమలి ఈకలను తెల్లటి దారంతో కట్టి ఇంటి ఈశాన్య దిశలో ఉంచాలని జ్యోతిష్యశాస్త్ర నిపుణులు చెబుతున్నారు. నెమల ఈకను ఇంట్లో గుమ్మంకు ముందు హాల్ లో ఎత్తులో పెట్టాలి. నెమలి ఈక కు ప్రతిరోజు సాంబ్రాణి పొగతో ధూపం వేయాలి. దీనిలో నెగెటివ్ ఎనర్జీని తొలగించే గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇంట్లో డబ్బు దాచుకునే చోట నెమలి ఈకలను దాచుకోవటం వల్ల ఆర్థిక శ్రేయస్సు మెరుగుపడుతుంది. అలాగే ఇంట్లో సంపద, సంతోషకర వాతావరణాన్ని సృష్టిస్తాయని, మంచి విజయ అవకాశాలను కలిగిస్తుందని జ్యోతిష్యశాస్త్ర నిపుణులు.

# ఆయుర్వేద అమృతం తిప్పతీగ..!





## ఈ జ్యూస్ ఎవరు తాగితే మంచిదంటే..

గిలోయ్ జ్యూస్ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా దీనిని 15 రోజులు క్రమం తప్పకుండా తీసుకుంటే.. మీ శరీరంలో జరిగే మార్పులను మీరు ఊహించలేరు. ప్రతిరోజూ ఖాళీ కడుపుతో గిలోయ్ జ్యూస్ తాగడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. అయితే, ఈ తిప్పతీగ జ్యూస్ ఎవరికి ఎక్కువ మేలు చేస్తుందో ఇక్కడ తెలుసుకుందాం.. గిలోయ్.. దీనినే తిప్పతీగా అని పిలుస్తారు.. ఆయుర్వేదంలో తిప్పతీగను అమృతంతో సమానమైనదిగా భావిస్తారు. ఇది శతాబ్దాలుగా వివిధ ఆరోగ్య సమస్యలకు అద్భుతమైన ఔషధంగా ఉపయోగించబడుతోంది. గిలోయ్ జ్యూస్ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా దీనిని 15 రోజులు క్రమం తప్పకుండా తీసుకుంటే.. మీ శరీరంలో జరిగే మార్పులను మీరు ఊహించలేరు. ఇది యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబియల్, ఇమ్యునోమోడ్యులేటరీ వంటి అనేక ఔషధ గుణాలను కలిగి ఉంది. ఈ లక్షణాల కారణంగా, జ్వరం, జలుబు, దగ్గు, మధుమేహం, కీళ్ల నొప్పులు, చర్మ వ్యాధులు వంటి వివిధ ఆరోగ్య సమస్యలను తరిమికొడుతుంది. అయితే, ఈ తిప్పతీగ జ్యూస్ ఎవరికి ఎక్కువ మేలు చేస్తుందో ఇక్కడ తెలుసుకుందాం.. ఖాళీ కడుపుతో గిలోయ్ జ్యూస్ తాగటం వల్ల అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. ప్రతిరోజూ ఖాళీ కడుపుతో గిలోయ్ జ్యూస్ తాగడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. డయాబెటిక్ రోగులకు తిప్పతీగ రసం ఒక వరం లాంటిది. కడుపు సంబంధిత సమస్యల నుండి బయటపడటానికి, మీరు ప్రతిరోజూ గిలోయ్ రసం తాగాలి. అంతేకాదు..చర్మంపై ముడతలు, ఫైన్ లైన్స్ సమస్య నుండి బయటపడవచ్చు.గిలోయ్ ఆకులను జ్యూస్ చేసి కొద్దిగా తేనె కలిపి తాగవచ్చు. లేదా గోరు వెచ్చని నీటిలో గిలోయ్ పౌడర్ కలుపుకుని తాగవచ్చు. గిలోయ్ జ్యూస్ తాగడం వల్ల హార్మోన్ లెవెల్స్ బ్యాలెన్స్ చేయవచ్చు. ఆయుర్వేదంలో గిలోయ్ జ్యూస్ చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. పీసీఓఎస్ సమస్యను నియంత్రించేందుకు అద్భుతంగా పనిచేస్తుంది. పీసీఓఎస్ సమస్యకు ఆయుర్వేదంలో మంచి చికిత్స ఉంది. గిలోయ్ జ్యూస్ ఇందుకు చాలా దోహదపడుతుంది. పీసీఓడీ, పీసీఓఎస్ ప్రభావం గర్భిణీ మహిళలపై పడుతుంది. జీవనశైలిలో మార్పు తీసుకొస్తే నియంత్రించవచ్చు.ముఖ్యంగా 16-35 ఏళ్ల మహిళలపై ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఓవరీలో క్రాంప్స్ కారణంగా ఈ సమస్య ఉత్పన్నమౌతుంది. ఆధునిక జీవనశైలి కారణంగా చాలా మంది మహిళలు పీసీఓడీ, పీసీఓఎస్ సమస్యను ఎదుర్కొంటుంటారు. తిప్పతీగ శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. జ్వరానికి మేలు చేస్తుంది. జ్వరం, దగ్గు, జలుబును త్వరగా తగ్గేలా చేస్తుంది. తిప్పతీగ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. అంతేకాదు..తిప్పతీగ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. తిప్పతీగ రసం శరీరం నుండి విషాన్ని కూడా తొలగిస్తుంది.

# రాత్రిపూట కనిపించే రక్తపోటు లక్షణాలు ఇవే.. వీటిని లైట్ తీసుకోకండి..!

రక్తపోటు అనేది ఒక సాధారణ సమస్యగా మారింది. ఇది చాలా మందికి ఉన్న సమస్య. రక్తం బలంగా గుండె నుంచి బరువుగా నాళాల్లోకి పుంజుకోవడాన్ని రక్తపోటు అంటారు. రక్తపోటు పెరిగిపోతే గుండెపోటు, మెదడు రక్తస్రావం (బ్రెయిన్ స్ట్రోక్), మూత్రపిండ సమస్యలు వంటి తీవ్రమైన వ్యాధులు రావచ్చు. అందుకే రక్తపోటు పెరుగుదలకు సంబంధించిన కొన్ని ముఖ్య లక్షణాలు ఉంటాయి. అవి మీకు రాత్రిపూట కనిపిస్తే జాగ్రత్తగా ఉండాలి. ఆ లక్షణాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. రాత్రి నిద్రపోవడంలో ఇబ్బంది పడటం అనేది చాలా సాధారణమైన విషయం కాదు. నిద్ర తీసుకోవడం చాలా అవసరం. రక్తపోటు పెరిగినప్పుడు శరీరంలో ఒత్తిడి ఎక్కువగా ఉండి.. మనస్సు ప్రశాంతంగా ఉండదు. దాంతో నిద్రలో అంతరాయం కలుగుతుంది. రాత్రిపూట కనీసం 6 నుంచి 7 గంటలు నిద్ర పొందడం అవసరం. మీరు తరచుగా నిద్రలేమితో బాధపడితే.. అది రక్తపోటు పెరుగుతున్న సంకేతం కావచ్చు. రాత్రి సమయంలో తలనొప్పి ఎక్కువగా రావడం గమనించారా..? ఇది కేవలం సాధారణ తలనొప్పి కాదు.. అది తీవ్రమైన రక్తపోటు కారణంగా వస్తుండవచ్చు. తలనొప్పి చాలా తీవ్రమైనదైతే అది రక్తనాళాల్లో ఒత్తిడి ఎక్కువై గుండెకు, మెదడుకు హానికరమవుతుందని సూచిస్తుంది. ప్రతి రోజూ ఇది ఎదురవుతుంటే తప్పకుండా వైద్యుడి సలహా తీసుకోవాలి. రాత్రిపూట చేతులు లేదా కాళ్లలో మంటగా ఉండటం, బిగుసుకుపోయినట్టు అనిపించడం కూడా రక్తపోటు పెరిగినప్పుడు కనిపించే లక్షణాలుగా ఉండొచ్చు. ఇది శరీరంలో రక్తప్రసరణ సరిగ్గా జరగకపోవడం వల్ల కలగవచ్చు. చర్మంలో మార్పులు కనిపించినా వాటిని నిర్లక్ష్యం చేయకూడదు. జీవితంలో ఒత్తిడి అనేది సాధారణమే. కానీ అది ఎక్కువగా ఉంటే సమస్య. రాత్రిపూట ప్రశాంతంగా ఉండలేకపోవడం, మానసికంగా ఆందోళన చెందడం అలవాటు అయితే రక్తపోటు పెరిగే అవకాశం ఎక్కువ. ఒత్తిడి అధికంగా ఉంటే రక్తపోటు పెరుగుతుంది. ఇది గుండె ఆరోగ్యంపైనా ప్రభావం చూపిస్తుంది. మీరు ఎక్కువసేపు కుర్చీలో కూర్చొని ఉన్నా లేదా శరీరం కదలకుండా చాలా సేపు గడిపినా పాదాల్లో వాపు రావడం సహజమే. కానీ ఈ వాపు రాత్రి పూట ఎక్కువగా కనిపిస్తే అది రక్తపోటు కారణంగా ఉండే అవకాశముంది. రక్తప్రసరణ బాగా జరగకపోవడం వల్ల శరీరానికి అవసరమైన రక్తం సరిగ్గా చేరక వాపు వస్తుంది. ఈ లక్షణాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. ఈ లక్షణాలు కనిపించినప్పుడు వాటిని చిన్నవిగా తీసుకోవడం కాదు. తప్పకుండా డాక్టర్ ను కలిసి చూపించాలి.

# ఒక్క జూమ్ కాల్‌తో 900 మందిని తీసేసిన సీఈఓ ఇప్పుడు జాబ్ లేక రోడ్డు మీదకు

## విశాల్ గార్గ్ కథ కంచికి




ఒకే ఒక్క జూమ్ కాల్ ద్వారా ఏకంగా 900 మంది ఉద్యోగులను నిర్దాక్షిణ్యంగా ఉద్యోగాల నుంచి తొలగించి ప్రపంచవ్యాప్తంగా కార్పొరేట్ వివాదాలకు కేంద్రబిందువుగా మారిన భారతీయ-అమెరికన్ పారిశ్రామికవేత్త విశాల్ గార్గ్‌కు కోలుకోలేని షాక్ తగిలింది. ఐదేళ్ల క్రితం తాను సృష్టించిన బెటర్ హోమ్ ఒ ఫైనాన్స్ కంపెనీ బోర్డే ఆయనను సీఈఓ పదవి నుంచి ఏకగ్రీవంగా తొలగించింది. ఆయన నిర్ణయాత్మక లోపం, ప్రవర్తన, విశ్వసనీయతపై తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేస్తూ బోర్డు ఈ కఠిన నిర్ణయం తీసుకుంది.డిసెంబర్ 2021లో ఎఱంస్థుశ్రీ +ఖతీస్త్ర కేవలం మూడు నిమిషాల వ్యవధి గల జూమ్ కాల్ ఏర్పాటు చేసి.. అందులో ఉన్న 900 మందికి పైగా ఉద్యోగులకు తక్షణమే విధుల నుంచి తొలగిస్తున్నట్లు బాంబు పేల్చారు. నిర్దాక్షిణ్యంగా జరిగిన ఈ సామూహిక ఉద్యోగాల కోత అంతర్జాతీయంగా విమర్శలకు దారితీయడమే కాకుండా బెటర్ సంస్థ ప్రతిష్టను దారుణంగా దెబ్బతీసింది. అయితే ఆ తర్వాత కూడా కంపెనీ వరుస నష్టాల్లో కూరుకుపోయింది. 2022 నుంచి ఇప్పటివరకు ఈ డిజిటల్ తనఖా కంపెనీ 1.5 బిలియన్ డాలర్లకు పైగా నష్టాలను చవిచూడగా.. గార్గ్ నాయకత్వంలో కంపెనీ షేర్ల విలువ ఏకంగా 90 శాతానికి పైగా పడిపోయింది. మరోసారి ఉద్యోగాల కోత. కోసం భారీగా అప్పులు.. తాజా రిపోర్ట్‌లో సంచలన విషయాలు కరోనా మహమ్మారి సమయంలో వచ్చిన విపరీతమైన డిమాండ్‌తో ఒకప్పుడు సుమారు 8 బిలియన్ డాలర్ల విలువ కలిగిన బెటర్ కంపెనీ దశ నాటకీయంగా మారిపోయింది. కంపెనీ మార్కెట్ విలువ ప్రస్తుతం దాదాపు 300 మిలియన్ డాలర్లకు పడిపోగా.. 2021లో 1.5 బిలియన్ డాలర్లుగా ఉన్న వార్షిక అమ్మకాలు 2023 నాటికి కేవలం 70 మిలియన్ డాలర్లకు పడిపోయాయి. ఈ క్రమంలోనే కొద్ది రోజుల క్రితం బోర్డులో చేరిన హెడ్జ్-ఫండ్ మేనేజర్ డేనియల్ లూయిస్‌ను తాత్కాలిక సీఈఓగా నియమించారు. అయితే లూయిస్ తనను మోసం చేసి ద్రోహానికి పాల్పడ్డారని గార్గ్ ఆరోపిస్తున్నారు. బదులు ఈ ఉద్యోగాలను నమ్ముకోండి.. మెటాలో 8 వేల మందిని పీకేసిన తర్వాత జుకర్ బర్గ్ సంచలన వ్యాఖ్యలు.. కంపెనీ వ్యూహాలు ఫలించి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వాడకంతో తనఖా ప్రక్రియ వేగవంతమై లాభదాయకతకు చేరువవుతున్న తరుణంలోనే తనను అన్యాయంగా తొలగించారని గార్గ్ వాదిస్తున్నారు. తన పదవిని తిరిగి దక్కించుకోవడానికి ఆయన ప్రముఖ న్యాయవాది అలెక్స్ స్పిరోను నియమించుకుని పోరాటానికి దిగారు. కంపెనీ లాభాల్లోకి వచ్చే వరకు సంవత్సరానికి కేవలం 1 డాలర్ జీతానికే సీఈఓగా పనిచేస్తానని కూడా ప్రతిపాదించారు. ఒకప్పుడు ఏకపక్షంగా ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించిన ఒక సీఈఓ.. ఇప్పుడు తన స్వంత ఉద్యోగాన్ని కాపాడుకోవడానికి బోర్డు ముందర విజ్ఞప్తులు చేసుకునే పరిస్థితి రావడం కార్పొరేట్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారింది.

# టాటా సన్స్ తర్వాతి ఛైర్మన్ ఎవరు ఎవరీ టీవీ నరేంద్రన్



టాటా సన్స్ ఛైర్మన్ పదవికి ఎన్. చంద్రశేఖరన్ రాజీనామా చేయడం.. టాటా సన్స్ తదుపరి ఛైర్మన్ ఎవరు అనేది అప్పుడే చర్చలు మొదలయ్యాయి. చంద్రశేఖరన్ స్థానంలో ఎవరు వస్తారనేది ఊహాగానాలు కూడా వస్తున్నాయి. అయితే చంద్రశేకరన్ ఫిబ్రవరి 2027 వరకు ఛైర్మన్‌గా కొనసాగుతారని భావిస్తున్నందున, కొత్త ఛైర్మన్ ఎంపికపై టాటా సన్స్‌కు తగినంత సమయం ఉంది. టాటా సన్స్ నిబంధనల ప్రకారం, ఛైర్మన్‌ను ఐదుగురు సభ్యుల కమిటీ ఎంపిక చేస్తుంది. ముగ్గురు సభ్యులను సర్ దొరబ్జీ టాటా ట్రస్ట్, సర్ రతన్ టాటా ట్రస్ట్ సంయుక్తంగా నామినేట్ చేస్తాయి. ఒకరిని టాటా సన్స్ బోర్డు నామినేట్ చేస్తుంది. ఐదవ సభ్యుడు బోర్డుచే ఎంపిక చేయబడిన స్వతంత్ర సభ్యుడు ఉంటారు. మహారాష్ట్ర ఛారిటీ కమిషనర్ ఆదేశం కారణంగా ట్రస్టీ సమావేశాలను నిర్వహించలేకపోతున్నందున ప్రస్తుతం ఇందులో పాల్గొనలేకపోతోంది. నోయెల్ టాటా తాత్కాలిక ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. గ్రూప్ విధానం ప్రకారం నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లకు పదవీ విరమణ వయస్సు 70 సంవత్సరాలుగా ఉంటుంది. ఈ విధానం ప్రకారం ఆయన నవంబర్‌లో ఇతర టాటా గ్రూప్ కంపెనీల బోర్డుల నుంచి పదవీ విరమణ చేయనున్నారు. ఆయన ట్రస్ట్ నామినీ కావడం వల్ల టాటా సన్స్ డైరెక్టర్‌గా కొనసాగుతారు, ఎందుకంటే ట్రస్ట్ నామినీలకు పదవీ విరమణ వయస్సు పరిమితి వర్తించదు. మూడోసారి అదృష్టం కలిసొస్తుందా.. టాటా సన్స్ చైర్మన్ పీఠంపై నోయెల్ టాటా పేరు మళ్లీ తెరపైకి.. 2016లో సైరస్ మిస్త్రీని ఛైర్మన్ పదవి నుంచి తొలగించినప్పుడు, రతన్ టాటా స్వయంగా ఛైర్మన్ పదవి నుండి వైదొలిగిన నాలుగేళ్ల తర్వాత, 78 ఏళ్ల వయసులో తాత్కాలిక ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత బోర్డు స్థిరత్వం కోసం చంద్రశేఖరన్‌ను నియమించింది. ఈసారి నోయెల్ అదే మార్గాన్ని అనుసరించలేకపోవచ్చు. టాటా సన్స్ సవరించిన నిబంధనల ప్రకారం, టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ టాటా సన్స్ ఛైర్మన్‌గా కూడా కొనసాగడానికి వీల్లేదు.ఈ నిబంధనను 2022లో ప్రవేశపెట్టారు. ఈ రెండు పదవులను నిర్వహించిన చివరి వ్యక్తి రతన్ టాటానే. టాటా సన్స్ ఛైర్మన్ పదవి రేసులో ప్రధానంగా టాటా స్టీల్ మేనేజింగ్ డైరెక్టర్, 61 ఏళ్ల టీవీ నరేంద్రన్ పేరు వినిపిస్తుంది. 1988లో టాటా గ్రూప్‌లో చేరిన నరేంద్రన్, తన వృత్తి జీవితమంతా టాటా స్టీల్‌లోనే గడిపారు. 2013 నుంచి టాటా స్టీల్ కు నాయకత్వం వహిస్తున్నారు. టాటా సన్స్ డైరెక్టర్, టాటా ట్రస్ట్స్ చైర్మన్ అయిన నోయెల్ టాటా, టాటా స్టీల్ వైస్-ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే నరేంద్రన్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. డిస్క్లైమర్ ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# అమెరికా ఇరాన్ 60 రోజుల ఒప్పందం క్లోజ్

## రేపటి నుంచి పశ్చిమాసియాలో ఏం జరగబోతోంది



నెలల తరబడి సాగిన తీవ్ర సైనిక పోరాటానికి తెరదించుతూ అమెరికా, ఇరాన్‌ల మధ్య జూన్ 17న కుదిరిన చారిత్రాత్మక 60 రోజుల తాత్కాలిక అవగాహన ఒప్పందం ఆగస్టు 17, సోమవారంతో అధికారికంగా ముగిసింది. శాశ్వత శాంతి ఒప్పందమే లక్ష్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ సంతకాలు చేసిన ఈ ఒప్పందం.. గడువు ముగియడానికి ముందే పూర్తిగా విఫలమై రద్దయ్యే దిశగా చేరుకుంది. ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు పూర్తిగా నిలిచిపోవడంతో పాటుగా.. పశ్చిమాసియా ప్రాంతంలో మళ్లీ యుద్ధ మేఘాలు అలముకుంటున్నాయి. జూన్ 17 ఒప్పందం ప్రకారం ఇరు దేశాలు తక్షణమే సైనిక చర్యలను నిలిపివేసి 60 రోజుల్లోగా సమగ్ర ఒప్పందాన్ని రూపొందించుకోవాల్సి ఉంది. ఇందులో భాగంగా అమెరికా 30 రోజుల్లో నావికా దిగ్బంధనాన్ని ఎత్తివేస్తూ.. ఇరాన్‌పై ఉన్న ఆంక్షలను సడలించడం, స్తంభింపజేసిన ఇరాన్ నిధులను విడుదల చేయడం, ఏ300 బిలియన్ల పునర్నిర్మాణ ప్యాకేజీని అందించడానికి అంగీకరించింది. ప్రతిగా, ఇరాన్ హార్ముజ్ జలసంధిలోని మైన్లను తొలగించి వాణిజ్య నౌకల ప్రయాణానికి అనుమతించడంతో పాటు.. అణ్వాయుధాలు తయారు చేయబోమని పునరుద్ఘాటించాల్సి ఉంది. అయితే ఒప్పందం కుదిరిన కొద్ది రోజులకే పరస్పర ఆరోపణలతో ఇరు పక్షాలు తమ కట్టుబాట్ల నుంచి తప్పుకున్నాయి.హార్ముజ్ జలసంధిపై ట్రంప్ సంచలన ప్రకటన.. ఇంచు కూడా తాకలేరంటూ ఇరాన్ ఘాటు రిప్లై.. హార్ముజ్ జలసంధిని ఇరాన్ తిరిగి తెరవలేదని అమెరికా ఆరోపించగా.. దిగ్బంధనం ఆంక్షల ఎత్తివేత వాగ్దానాలను అమెరికా నెరవేర్చలేదని ఇరాన్ విమర్శించింది. ఈ వివాదాల నేపథ్యంలో జూలై 7 నాటికే అధ్యక్షుడు ట్రంప్ ఈ ఒప్పందాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించగా.. ఇరాన్ కూడా తన బాధ్యతల నుంచి వైదొలిగింది. సోమవారంతో గడువు ముగియడం కేవలం ఒక రకమైన సాంకేతిక ముగింపు మాత్రమేనని, ఆచరణలో ఈ ఒప్పందం ఇప్పటికే నిష్ఫలమైందని అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.వచ్చే వారం స్టాక్ మార్కెట్ ఎలా ఉంటుందో తెలుసా.. ఇరాన్ యుద్ధ భయాల మధ్య ఇన్వెస్టర్లు ఏం చేయాలంటే.. ప్రస్తుతం అమెరికా-ఇరాన్ వివాదానికి హార్ముజ్ జలసంధి ప్రధాన కేంద్రబిందువుగా మారింది. ప్రపంచ చమురు రవాణాలో అత్యంత కీలకమైన ఈ జలమార్గం కేవలం తమ సంపూర్ణ నియంత్రణలోనే ఉంటుందని ఇరాన్ స్పష్టం చేసింది. 60 రోజుల గడువు ముగిసినంత మాత్రాన వాణిజ్య నౌకల ప్రయాణం సాధారణ స్థితికి రాదని టెహ్రాన్ తేల్చిచెప్పింది. శనివారం ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కాజెమ్ గరీబాబాది మాట్లాడుతూ.. ఇరాన్ ఆదేశాల మేరకే ఈ జలమార్గం తెరుచుకుంటుందని లేదా మూసివేయబడుతుందని వ్యాఖ్యానించారు. ఇది అమెరికాకు ఎదురైన అతిపెద్ద ఓటమి అని, వాషింగ్టన్ ఈ వాస్తవాన్ని అంగీకరించాలని ఆయన డిమాండ్ చేశారు.టన్నుల కొద్దీ బంగారాన్ని ఇరాన్?కు చేర్చిన యూఏఈ.. ఎందుకంటే. మరోవైపు, హార్ముజ్ జలసంధిపై అమెరికా ఆధిపత్యం మరియు భద్రతా నియంత్రణ కొనసాగుతాయని డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేయడం గమనార్హం. తాజా పరిణామాలతో అంతర్జాతీయ ఇంధన మార్కెట్ తీవ్ర అభద్రతకు లోనైంది. ఈ జలమార్గంలో వాణిజ్య నౌకల ప్రయాణానికి అంతరాయం ఏర్పడటం వల్ల క్రూడ్ ఆయిల్ సరఫరా నిలిచిపోయి, ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు మళ్లీ ఆకాశాన్ని తాకే ప్రమాదం ఉందని ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దౌత్యపరమైన తలుపులు మూసుకుపోవడంతో.. గల్ఫ్ ప్రాంతంలో సైనిక సమీకరణలు పెరుగుతూ మళ్లీ మునుపటి ఉద్రిక్త పరిస్థితులు పునరావృతమయ్యేలా కనిపిస్తున్నాయి.

# రవీంద్ర జడేజా అరుదైన ఘనత తొలి భారత లెఫ్ట్ ఆర్మ్ బౌలర్‌గా సరికొత్త చరిత్ర

**టెస్టుల్లో 350 వికెట్ల మైలురాయిని అందుకున్న రవీంద్ర జడేజా . ఈ ఘనత సాధించిన తొలి భారత**

**లెఫ్ట్ ఆర్మ్ బౌలర్‌గా రికార్డు . టెస్టుల్లో 350 వికెట్లు తీసిన ఐదో భారత బౌలర్‌గా ఘనత**

**4000 పరుగులు, 350 వికెట్లతో కపిల్ దేవ్ సరసన అరుదైన డబుల్**



టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా తన సుదీర్ఘ టెస్ట్ కెరీర్‌లో మరో అద్భుతమైన మైలురాయిని అందుకున్నాడు. టెస్ట్ క్రికెట్‌లో 350 వికెట్లు పడగొట్టిన తొలి భారత లెఫ్ట్ ఆర్మ్ బౌలర్‌గా సరికొత్త చరిత్ర సృష్టించాడు. శ్రీలంకతో గాలే వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో ఈ ఘనత సాధించాడు. ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన ఏకైక టెస్టుకు దూరంగా ఉన్న జడేజా, ఈ మ్యాచ్‌తో పునరాగమనం చేసి వెంటనే తనదైన ముద్ర వేశాడు.సోమవారం, మ్యాచ్ మూడో రోజు ఆటలో భాగంగా శ్రీలంక ఆల్ రౌండర్ కేశర నువంతను ఔట్ చేయడం ద్వారా జడేజా ఈ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. జడేజా వేసిన బంతిని నువంత కవర్స్ వైపు బలంగా కొట్టగా, అది సిల్లీ పాయింట్‌లో ఉన్న యశస్వి జైస్వాల్ తొడకు తగిలి గాల్లోకి లేచింది. సమీపంలోనే ఉన్న శుభ్‌మన్ గిల్ చాకచక్యంగా క్యాచ్ అందుకోవడంతో జడేజా 350వ వికెట్ పూర్తయింది.ఈ మైలురాయితో, టెస్టుల్లో 350 వికెట్లు తీసిన ఐదో భారత బౌలర్‌గా జడేజా నిలిచాడు. అతని కంటే ముందు దిగ్గజాలు అనిల్ కుంబ్లే (619), రవిచంద్రన్ అశ్విన్ (537), కపిల్ దేవ్ (434), హర్భజన్ సింగ్ (417) మాత్రమే ఈ జాబితాలో ఉన్నారు. ఇప్పటివరకు భారత లెఫ్ట్ ఆర్మ్ బౌలర్లలో జహీర్ ఖాన్ (311 వికెట్లు) పేరిట ఉన్న రికార్డును జడేజా అధిగమించాడు.అంతేకాకుండా, ప్రపంచ క్రికెట్‌లోనూ జడేజా అత్యంత అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. టెస్టుల్లో 4,000కు పైగా పరుగులు, 350కి పైగా వికెట్లు తీసిన నాలుగో ఆటగాడిగా నిలిచాడు. గతంలో ఈ రికార్డును కపిల్ దేవ్, ఇయాన్ బోథమ్, డేనియల్ వెటోరి మాత్రమే సాధించారు. ప్రపంచవ్యాప్తంగా ఈ ఘనత సాధించిన మూడో లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ కూడా జడేజానే కావడం విశేషం.

# 5 కొత్త ఐపీఓలు వచ్చేస్తున్నాయ్ రూ.7,400 కోట్ల టార్గెట్

## ఆగస్టు 10 12 మధ్య సబ్ స్క్రిప్షన్స్ ఓపెన్

## వచ్చే వారం కూడా మరికొన్ని కంపెనీలు




ఇప్పుడు ఇండియన్ స్టాక్ మార్కెట్స్‌లో ఐపీవోల హవా సాగుతోంది. ట్రేడింగ్ తో పోలిస్తే నష్టభయం చాలా తక్కువ, తగిలితే జాక్ పాటే వంటి కారణాలతో చాలా మంది ఈ వైపు దృష్టి సారిస్తున్నారు. ఇన్వెస్టర్లను ఆకట్టుకునేందుకు కంపెనీలు కూడా ఐపీవో బాట పడుతున్నాయి. ఈ వారం ఏకంగా 5 కంపెనీలు తమ తొలి పబ్లిక్ ఆఫర్ (ఖూ)లతో సిద్ధమయ్యాయి. ఆగస్టు 10 నుంచి 12 మధ్య ప్రారంభం కానున్న ఈ ఐపీఓల ద్వారా రూ. 7,443 కోట్లను సమీకరించాలని ఈ కంపెనీలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ 5 కంపెనీలతో 2026లో ఐపీఓకు వచ్చిన సంస్థల సంఖ్య 47కు చేరిందిధూత్ ట్రాన్స్‌మిషన్ : ఇది ప్రముఖ గ్లోబల్ ఇన్వెస్టర్ 'బైన్ క్యాపిటల్' సపోర్టు ఉన్న ఆటో విడిభాగాల తయారీ సంస్థ. రూ.1,400 కోట్ల విలువైన ఫ్రెష్ షేర్లను జారీ చేస్తోంది. ఆగస్టు 10న ప్రారంభమవుతుంది. ప్రైస్ రేంజ్ రూ. 829 - రూ. 871. ఇష్యూ సైజ్ రూ. 3,067 కోట్లు.మోల్బియో డయాగ్నోస్టిక్స్ గోవాకు చెందిన ఈ మెడికల్ డయాగ్నోస్టిక్స్ ఐపీవో ఆగస్టు 10న ఓపెన్ అవుతుంది. ధరల శ్రేణి రూ. 768 - రూ. 807గా ఉంది. ఇష్యూ సైజ్ రూ. 904 - రూ. 940 కోట్లు.మిల్కీ మిస్ట్ డెయిరీ ఒక భారతీయ డెయిరీ రంగ కంపెనీ తీసుకొస్తున్న అతిపెద్ద ఐపీఓ ఇదే కావడం విశేషం. ఆగస్టు 11న ప్రారంభమవుతుంది. ప్రైస్ రేంజ్ రూ. 133 - రూ. 140. ఇష్యూ సైజ్ రూ. 1,553 కోట్లు.షిప్రాకెట్ ప్రముఖ ఈ-కామర్స్ లాజిస్టిక్స్ ప్లాట్‌ఫారమ్ అయిన ఈ సంస్థ ఐపీఓలో లైట్‌రాక్, మూన్ స్ట్రాటజిక్ వెంచర్స్ వంటి కంపెనీలు తమ వాటాలను విక్రయిస్తున్నాయి. ఆగస్టు 12న స్టార్ట్ అవుతుంది. ధరల శ్రేణి రూ. 92 - రూ. 97. ఇష్యూ సైజ్ రూ. 1,617.5 కోట్లు.బెహరీ లాల్ ఇంజనీరింగ్ : స్టీల్, పవర్ రంగాలకు కాస్టింగ్ ఉత్పత్తులను అందించే ఈ సంస్థ రూ.93 కోట్ల ఫ్రెష్ ఇష్యూతో మార్కెట్లోకి వస్తోంది. ఆగస్టు 12న ప్రారంభమవుతుంది. ధరల శ్రేణి రూ. 271 - రూ. 285. ఇష్యూ సైజ్ రూ. 302 కోట్లు.నిధులు దేనికోసం ఐపీవో ద్వారా సమీకరించనున్న నిధులను ఈ కంపెనీలు ప్రధానంగా తమ వ్యాపార విస్తరణ, కొత్త ప్లాంట్ల ఏర్పాటు పాత రుణాల చెల్లింపులు, సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం వినియోగించనున్నట్లు ప్రకటించాయి.మార్కెట్లో సందడే సందడి ఈ ఐదు మార్కెట్లు ఈ వారం మార్కెట్లోకి రాబోతుండగా.. లీప్ ఇండియా, టెక్నోక్రాఫ్ట్ వెంచర్స్ ఐపీఓలు ఆల్రెడీ ఓపెన్ అయి ఉన్నాయి. ఇవే కాకుండా వచ్చే వారం "హారిజన్ ఇండస్ట్రియల్ పార్క్స్", "శంకేష్ జ్యువెలర్స్" వంటి కంపెనీలు కూడా ఐపీఓకు రాబోతున్నాయి. దీంతో మార్కెట్లో సందడి నెలకొంది.

# గాలే టెస్టు భారత బౌలర్ల ధాటికి లంక తడబాటు

**భారత్‌తో తొలి టెస్టులో కష్టాల్లో శ్రీలంక . మూడో రోజు ఆట ముగిసేసరికి 272/7 స్కోరు**

**కీలక ఇన్నింగ్స్ ఆడిన నిరోషన్ డిక్వెలా (80) . సెంచరీకి ఒక్క పరుగు దూరంలో సోనల్ దినూష**

**(99) .భారత్‌కు ఇంకా 190 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం**




గాలే వేదికగా భారత్‌తో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో శ్రీలంక కష్టాల్లో పడింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆతిథ్య జట్టు తన తొలి ఇన్నింగ్స్‌లో 7 వికెట్ల నష్టానికి 272 పరుగులు చేసింది. యువ బ్యాటర్ సోనల్ దినూష (99 బ్యాటింగ్) సెంచరీకి కేవలం ఒక్క పరుగు దూరంలో అజేయంగా నిలిచాడు. భారత జట్టు కంటే శ్రీలంక ఇంకా 190 పరుగులు వెనుకబడి ఉంది. భారత జట్టు తొలి ఇన్నింగ్స్ లో 116.4 ఓవర్లలో 462 పరుగులకు ఆలౌట్ అయింది.భారత తొలి ఇన్నింగ్స్ స్కోరుకు సమాధానంగా బ్యాటింగ్ ప్రారంభించిన శ్రీలంకకు ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మహమ్మద్ సిరాజ్ బౌలింగ్‌లో ఓపెనర్ నిషాన్ ఫెర్నాండో డకౌట్ కాగా, ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు కూడా క్రీజులో నిలదొక్కుకోలేకపోయారు. దీంతో 90 పరుగులకే 5 కీలక వికెట్లు కోల్పోయి లంక పీకల్లోతు కష్టాల్లో పడింది.ఈ క్లిష్ట పరిస్థితుల్లో వికెట్ కీపర్ నిరోషన్ డిక్వెలా (80), సోనల్ దినూష కలిసి జట్టును ఆదుకున్నారు. వీరిద్దరూ ఆరో వికెట్‌కు 146 పరుగుల విలువైన భాగస్వామ్యాన్ని నెలకొల్పి భారత బౌలర్ల సహనానికి పరీక్ష పెట్టారు. 115 బంతుల్లో 7 ఫోర్లతో 80 పరుగులు చేసిన డిక్వెలాను ప్రసిధ్ కృష్ణ ఔట్ చేసి ఈ భాగస్వామ్యానికి తెరదించాడు.అయితే, మరో ఎండ్‌లో సోనల్ దినూష ఓపిగ్గా ఆడుతూ భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నాడు. మూడో రోజు ఆట ముగిసే సమయానికి 163 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 99 పరుగులతో క్రీజులో ఉన్నాడు. ప్రస్తుతం అతనితో పాటు ప్రభాత్ జయసూర్య (9ెు) బ్యాటింగ్ చేస్తున్నాడు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా, మానవ్ సుతార్ చెరో రెండు వికెట్లు తీయగా, సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్ తలా ఒక వికెట్ పడగొట్టారు. నాలుగో రోజు ఆటలో దినూష సెంచరీ పూర్తి చేసుకుని, లోయర్ ఆర్డర్‌తో కలిసి ఆధిక్యాన్ని ఎంతవరకు తగ్గిస్తాడనేది ఆసక్తికరంగా మారింది.

# సేవింగ్స్ అకౌంట్‌లో ఏడాదికి ఎంత నగదు డిపాజిట్ చేయొచ్చు లిమిట్ దాటితే ఏం జరుగుతుంది



సేవింగ్స్ ఖాతాలో నగదు డిపాజిట్లు చేయడం సాధారణ బ్యాంకింగ్ ప్రక్రియగా కనిపించినప్పటికీ.. ఒక పరిమితి దాటితే అవి ఆదాయపు పన్ను శాఖ, కేంద్ర నిబంధనల పరిశీలనకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పన్ను ఎగవేత, మనీ లాండరింగ్, లెక్క చూపని నగదు చలామణిని నిరోధించే లక్ష్యంతో ఆదాయపు పన్ను విభాగం బ్యాంకుల ద్వారా అధిక విలువ కలిగిన నగదు లావాదేవీలపై కఠినమైన నిఘా ఉంచుతోంది. ప్రస్తుత ఆదాయపు పన్ను నిబంధనల ప్రకారం.. ఒకే ఆర్థిక సంవత్సరంలో వ్యక్తిగత పొదుపు ఖాతాలో రూ. 10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ మొత్తంలో నగదు జమ చేస్తే, బ్యాంకులు ఆ వివరాలను తప్పనిసరిగా ఆదాయపు పన్ను శాఖకు నివేదించాల్సి ఉంటుంది. ఈ రూ. 10 లక్షల పరిమితి అనేది ఒకే విడతలో చేసిన డిపాజిట్లకు మాత్రమే కాకుండా, ఏడాది పొడవునా పలు విడతలుగా చేసిన మొత్తం నగదు లావాదేవీలకు వర్తిస్తుంది. ఖాతాలో జమ చేసిన వెంటనే పన్ను విధించబడనప్పటికీ.. ఆ నిధుల మూలానికి సంబంధించిన వివరాలు వివరించాలని పన్ను అధికారులు నోటీసులు ఇచ్చే అవకాశం ఉంది. టాటా సన్స్ తర్వాతి ఛైర్మన్ ఎవరు.. ఎవరీ టీవీ నరేంద్రన్. నగదు డిపాజిట్లు రూ. 10 లక్షల పరిమితి దాటిన పన్ను చెల్లింపుదారులు తమ వార్షిక ఆదాయపు పన్ను రిటర్న్లు దాఖలు చేసేటప్పుడు ఆ నిధుల మూలాన్ని స్పష్టంగా వెల్లడించాలి. జమ చేసిన నిధులు జీతం, వ్యాపారం, స్టాక్ ట్రేడింగ్ లేదా అద్దె ద్వారా వచ్చిన పన్ను విధించదగిన ఆదాయం అయితే నిబంధనల ప్రకారం వర్తించే పన్నును చెల్లించాల్సి ఉంటుంది. ఆదాయ ప్రొఫైల్, ఆడిట్, నాన్-ఆడిట్ ప్రమాణాల ఆధారంగా ఐటీఆర్ దాఖలు గడువు తేదీలు మారుతుంటాయని అధికారులు గుర్తుచేస్తున్నారు. భవిష్యత్తులో నోటీసులు లేదా జరిమానాల బారిన పడకుండా ఉండటానికి జీతం స్లిప్‌లు, వ్యాపార ఆదాయ రికార్డులు, అద్దె ఒప్పందాలు, బ్యాంక్ స్టేట్‌మెంట్‌లను భద్రపరుచుకోవడం అత్యవసరమని సూచిస్తున్నారు. రూ.45 లక్షల జీతం వచ్చినా నెలాఖరుకు ఏమీ మిగలడం లేదు.. నా డబ్బు ఎక్కడికి వెళ్తోందంటూ రోదిస్తున్న బెంగళూరు టెకీ ఈ వార్షిక పరిమితితో పాటు లావాదేవీల పారదర్శకత కోసం కేంద్రం మరికొన్ని అదనపు నిబంధనలను అమలు చేస్తోంది. పొదుపు ఖాతాలో ఒకేసారి రూ. 50,000 కంటే ఎక్కువ నగదు జమ చేయడానికి పర్మనెంట్ అకౌంట్ నంబర్ (పాన్) సమర్పించడం తప్పనిసరి. పాన్ కార్డు లేని పక్షంలో ఫారం 60 సమర్పించాల్సి ఉంటుంది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 269 ప్రకారం.. ఒక వ్యక్తి నుండి ఒకే రోజులో రూ. 2 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ నగదును స్వీకరించడం చట్టరీత్యా నేరం. ఈ నిబంధనను ఉల్లంఘిస్తే.. స్వీకరించిన లావాదేవీ మొత్తానికి సమానమైన జరిమానా విధించే అవకాశం ఉంది.వార్షికంగా 20 శాతం రాబడి ఇచ్చిన ఫ్లెక్సీ క్యాప్ మ్యూచువల్ ఫండ్ ఇదే.. అందువల్ల ఖాతాదారులు తమ బ్యాంక్ స్టేట్‌మెంట్‌లను ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ లావాదేవీలు పరిమితి దాటకుండా చూసుకోవడం మంచిది. ప్రతి పెద్ద నగదు విత్‌డ్రాయల్ లేదా డిపాజిట్‌కు సంబంధించిన రికార్డులను భద్రపరుచుకోవడం ద్వారా అనవసరమైన పన్ను ఇబ్బందులు, చట్టపరమైన చిక్కుల నుండి రక్షణ పొందవచ్చని పన్ను విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

# వాట్ ఏ క్యాచ్ గాల్లో పక్షిలా ఎగిరిన గిల్ వీడియో వైరల్



గాలే వేదికగా శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టు మూడో రోజు ఆటలో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన అద్భుతమైన ఫీల్డింగ్‌తో అందరినీ మంత్రముగ్ధులను చేశాడు. ఎక్స్‌ట్రా కవర్ ఫీల్డింగ్ చేస్తున్న గిల్, గాల్లోకి పక్షిలా ఎగిరి అసాధారణ రీతిలో అందుకున్న క్యాచ్ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది.కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో శ్రీలంక బ్యాటర్ కమిందు మెండిస్ క్రీజు వదిలి ముందుకు వచ్చి బంతిని డ్రైవ్ చేశాడు. బంతి వేగంగా నేలను తాకడానికి సిద్ధమవుతున్న తరుణంలో గిల్ తన ఎడమవైపునకు పూర్తిగా డైవ్ చేసి గాల్లోనే బంతిని ఒడిసిపట్టాడు. బంతి చేజారకుండా నేలకు తాకకుండా పట్టుకున్న తీరు అద్భుతం.ఈ క్యాచ్ చూసిన కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. "వావ్, ఆ క్యాచ్ పట్టడానికి అతనికి ఎలాంటి అవకాశం లేదు. నిజానికి అది అతనికి అందే దూరంలోనే లేదు. బ్యాటర్ కూడా బంతి గాల్లోకి లేచింది కానీ సురక్షితమే అనుకుని ఉంటాడు. ఆ ప్రాంతంలో మీరు చూసే అత్యుత్తమ క్యాచ్‌లలో ఇది ఒకటి" అని ప్రశంసించాడుఇక, ఈరోజు భారత తొలి ఇన్నింగ్స్ అత్యంత వేగంగా ముగిసింది. ఆట ప్రారంభమైన కేవలం నాలుగు బంతుల్లోనే శ్రీలంక పేసర్ అసిత్ ఫెర్నాండో భారత ఇన్నింగ్స్‌కు తెరదించాడు. ఓవర్‌నైట్ స్కోరు 460/9తో బ్యాటింగ్ కొనసాగించిన భారత్.. ఆట మొదలైన మూడు నిమిషాల్లోనే ఇన్నింగ్స్ ముగిసింది.

# అలా చేస్తే కెరీర్ వేరేలా ఉండేది



'డాక్టర్ కావాలనుకొని యాక్టర్ అయ్యాను' అని చాలామంది హీరోయిన్లు చెబుతుంటారు. సాయిపల్లవి, శ్రీలీల లాంటి హీరోయిన్లయితే.. డాక్టర్ చదివి కూడా యాక్టర్లయిపోయారు. మలయాళ మందారం ఐశ్వర్య లక్ష్మి కూడా వారి దారిలోనే డాక్టర్ చదివి యాక్టరై విజయాలను అందుకుంటున్నది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'అనుకున్నది జరక్కపోవడమే జీవితం. నన్ను డాక్టర్‌గా చూడాలని మా అమ్మానాన్నల కోరిక. నేను కూడా కష్టపడి హౌస్ సర్జన్ చేశాను. ప్రాక్టీస్ మొదలుపెడితే నా కెరీర్ వేరేలా ఉండేదేమో. కానీ నేను అనుకోకుండా మోడలింగ్ వైపు మళ్లాను. తర్వాత సినిమా పిలిచింది. తొలినాళ్లలో అమ్మానాన్నకు నా ప్రవర్తన మింగుడు పడలేదు. విజయాలు రావడం, నా నటనను అంతా మెచ్చుకోవడం.. ఇవన్నీ చూసి వాళ్లు కూడా సైలెంట్ అయిపోయారు' అంటూ ఐశ్వర్య లక్ష్మి చెప్పుకొచ్చింది. సాయిదుర్గతేజ్‌కు జోడీగా ఆమె నటించిన 'సంబరాల ఏటిగట్టు' సినిమా త్వరలోనే విడుదల కానున్నది.





# యథార్థ సంఘటనలతో..!


సాత్రమాట్, డీమోన్ పవన్, లిఖిత ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'సాం3'. కృష్ణమాయ దర్శకత్వంలో వి.విజయ నిర్మిస్తున్నారు. త్వరలో విడుదలకానుంది.. ఆదివారం టీజర్‌ను రిలీజ్ చేశారు. యథార్థ సంఘటనల ఆధారంగా సరికొత్త కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించామని దర్శకుడు తెలిపారు. ఈ సినిమాలో తాను త్రివిక్రమరాజు అనే వైవిధ్యమైన పాత్రలో కనిపిస్తానని హీరో సాత్రమాట్ తెలిపారు. భారీ స్థాయిలో విడుదలకు సన్నాహాలు చేస్తున్నామని నిర్మాత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిగ్‌బాస్ సెలబ్రిటీలు పాల్గొన్నారు. ఈ చిత్రానికి సంగీతం: సాయికార్తీక్, దర్శకత్వం: కృష్ణమాయ.

# నాన్‌స్టాప్‌గా 'రాపో23'

హీరో రామ్ పోతినేని స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న తాజా చిత్రం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్నది. 'రాపో23' వర్కింగ్ టైటిల్‌తో సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటీవలే పుదుచ్చేరి శివార్లలో 24 గంటల పాటు నిర్విరామంగా ఈ సినిమా షూటింగ్‌ను జరిపారు. హీరోగా, దర్శకుడిగా ఈ సినిమా కోసం రామ్ ఎంతగానో శ్రమిస్తున్నారని, ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నారని యూనిట్ వర్గాలు తెలిపాయి. 'పుదుచ్చేరిలో వేసిన భారీ సెట్‌లో తొమ్మిది రోజుల పాటు షూటింగ్ జరిపాం. ఇటీవల వర్షాల కారణంగా షెడ్యూల్‌కు బ్రేక్‌పడింది. త్వరలో మళ్లీ షూటింగ్‌ను మొదలుపెడతాం' అని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: సామ్ సీఎస్, నిర్మాత:కృష్ణ పోతినేని.



# కాంబినేషన్ సెట్?



నాగచైతన్య హీరోగా నటించిన తాజా సినిమా 'వృషకర్మ'. నాగచైతన్య కెరీర్‌లోని ఈ 24వ చిత్రం డిసెంబరులో విడుదల కానుందట. 'వృషకర్మ' తర్వాత నాగచైతన్య హీరోగా నటించబోయే సినిమాకు క్లాక్స్, బోయపాటి శ్రీను, శివ నిర్వాణ, పీఎస్ మిత్రన్ వంటి దర్శకుల పేర్లు వినిపించినప్పటికీ ఎవరూ ఫైనలైజ్ కాలేదు. తాజాగా దర్శకుడు వెంకీ అట్లూరి పేరు తెరపైకి వచ్చింది. 'సార్, లక్కీభాస్కర్, విశ్వనాథ్ అండ్ సన్స్ '.. ఇలా వరుస హిట్ చిత్రాలతో దూసుకెళుతోన్న వెంకీ అట్లూరి డైరెక్షన్ లో నాగచైతన్య ఓ సినిమా చేయనున్నారనే టాక్ ఫిల్మ్‌నగర్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. ఒకవేళ ఇదే నిజమైతే.. నాగచైతన్య 25వ సినిమాకు దర్శకత్వం వహించే చాన్స్ వెంకీ అట్లూరికి లభించినట్లే. మరి.. ఈ కాంబినేషన్ సెట్ అవుతుందా? లెట్స్ వెయిట్ అండ్ సీ. ఈ సంగతి ఇలా ఉంచితే... నాగచైతన్యతో తాను ఎప్పుడో ఒక సినిమా చేయాల్సిందని, తన డైరెక్షన్ లో వచ్చిన కొన్ని సినిమాల కథలను నాగచైతన్యకు వినిపించానని, వివిధ కారణాల వల్ల సినిమా చేయడం కుదర్లేదని గతంలో ఓ ఇంటర్వ్యూలో వెంకీ అట్లూరి పేర్కొన్నారు.




# నవంబర్‌లో యాక్షన్ షురూ?

అల్లు అర్జున్‌తో లోకేష్ కనకరాజ్ సినిమా ప్రకటన వెలువడిన నాటి నుంచి అభిమానులు ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ అప్‌డేట్స్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'పుష్ప' ఫ్రాంచైజీ సినిమాలతో బన్నీ ఇమేజ్ తారాస్థాయికి చేరింది. మరోవైపు యాక్షన్, మాఫియా కథాంశాలతో వరుస హిట్స్ అందిస్తూ సరికొత్త ట్రెండ్ క్రియేట్ చేశారు దర్శకుడు లోకేష్ కనకరాజ్. దాంతో వీరిద్దరి కాంబినేషన్ సినిమాపై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఈ సినిమా కోసం లోకేష్ కనకరాజ్ తన పంథాకు భిన్నంగా వినూత్న కథాంశాన్ని సిద్ధం చేస్తున్నారని, పౌరాణిక..ఫాంటసీ అంశాలు కలబోసిన కథ ఇదని వార్తలొస్తున్నాయి. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమా నవంబర్‌లో సెట్స్‌మీదకు రానుందని తెలిసింది. బాలీవుడ్‌కి చెందిన ఓ అగ్ర హీరో ఈ సినిమాలో నటించనున్నారనే టాక్ కూడా వినిపిస్తున్నది.

PUBLISHED AND OWNER BY AVANAGANTI ANIL KUMAR Published at 3-83/A, BADANGPET, BALAPUR, RANGAREDDY District TELANGANA - 500058. Printed at SMILYSONLINE 6-7-48, VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District, TELANGANA - 500070. EDITOR AVANAGANTI ANIL KUMAR PRGI NO. : TGTEL/26/A2290 , CELL : 9133444314